నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
గురువారం | అక్టోబర్ 10, 2024 | www.navatelangana.com



యుద్ధం వద్దు.. శాంతి ముద్దు : సీపీఐ(ఎం)

- ఇజ్రాయిల్ దాడులను ఖండించండి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఇజ్రాయిల్ దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలని.. యుద్ధం వద్దని.. శాంతి ముద్దు అంటూ సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి అన్నారు. బుధవారం సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మోటర్ లైన్ ఏరియాలో ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ ప్రపంచంలో నిరంతరం శాంతి లేకుండా పేద, అభివృద్ధి చెందు తున్న దేశాల మధ్య నిరంతరం అమెరికా తన లాభార్జన కోసం యుద్ధాలను ప్రోత్సహిస్తుందని, పాలస్తీనా పై ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధ ము అప్రజా స్వామికంగా, అన్యాయంగా పాలస్తీనావాసులను 42,000 వేలమంది ప్రజలను చంపిందని, ఆరు లక్షల మందికి పైగా గాయాల పాలైనారని , ప్రపంచం మొత్తం యుద్ధం ఆపాలని వివిధ రూపాల్లో ఆందోళనలు నిరసనలు తెలియ జేస్తున్న, అమెరికా వత్తాసుతో ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధాన్ని తక్షణమే ఉప సంహరించాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) టౌన్ కార్యదర్శి బీ చంద్రకాంత్ మాట్లాడుతూ యుద్ధాలు వద్దు శాంతి ముద్దు, యుద్ధాల వల్ల ప్రాణ నష్టం, ఆస్తి నష్టం దేశం సర్వం స్వవం కోల్పోతుందని, ఇజ్రాయిల్ చేస్తున్న యు ద్ధం అక్రమమైందని.యుద్ధాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డి మాండ్ చేశారు. సీపీఐ(ఎం) టౌన్ కమిటీ సభ్యులు రాజ్ కుమార్ మాట్లా డు తూ ఇజ్రా యిల్ పాలస్తినపైననే కాకుండా , లేబనాన్, ఇరాక్ ,ఇరాన్ పైన కూడా యుద్ధం చేస్తుందని, ఇజ్రాయిల్ అహంకారం ,దుర్మార్గ విధానాలను తీవ్ర ంగా ఖండి ంచారు. పాలస్తీనా ప్రజలకు సంఘీభావం సానుభూతి తెలిపారు . సీపీఐ(ఎం) మోటర్ లైన్ ఏరియా కార్యదర్శి సయ్యద్ గౌస్ మాట్లాడుతూ ప్రప ంచంలో యూదులు 1945లో ఇజ్రాయిల్ అనే దేశమే లేదని పాలస్తీనాలో కొంత భా గంలో ఉన్న ఇజ్రాయిల్ అసలు మొత్తం పాలస్తీనాను ఆక్రమి ంచుకోవడం దు ర్మార్గం అన్యాయం అన్నారు. డీవైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ భాను ప్రసాద్ మాట్లా డుతూ ప్రపంచంలో అమెరికా యొక్క పెత్తనాన్ని సహించరాదని. సామ్రా జ్య వాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని విజ్ఞప్తి చేశారు . నిం`సనలో పెద్ద ఎత్తున ఇజ్రాయిల్ దాడులను ఆపాలని, యుద్ధం వద్దు శాంతి ము ద్దని, అమెరికా సామ్రాజ్యవాదం నశించాలని, ఇజ్రాయిల్ పాలస్తీనా పై లెబనాన్ లపై యుద్ధాన్ని తక్షణమే ఉపసంహరించాలని నినదించారు.ఈ కార్యక్రమంలో ఉస్మాన్ ,ఖాదర్, బురాన్, అబ్దుల్లా, కలాం ,జాంగిర్, మహబూబ్ బాయ్, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి పాటుపడుదాం

- దివిటిపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎన్. కురుమూర్తి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రాజకీయాలకతీతంగా ఐక్యమత్యంతో డబల్ బె డ్ రూం దివిటిపల్లి గ్రామ అభివృద్ధికి పాటుపడుదామని అభివృద్ధి కమిటీ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి అన్నారు. బుధవారం డబల్ బెడ్ రూమ్ కాలనీలో బసవరాజ్ గృహంలో అబి వృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సం ఘం చీలకుండా ఐక్యమత్యంతో ఉండడానికి సంఘాన్ని రిజిస్ట్రేషన్ చేయి ంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామంలో ఏ చిన్న అభివృద్ధి జరిగినా సంఘ సభ్యులు భాగస్వామ్యం కావాల్సన అవసరం ఉందని అన్నారు. పార్టీలు, జెండాలు ఎజెండాలు ఏవైనా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సంఘ సభ్యులు కృషి చేయాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు.రాజకీయ పార్టీలు వారి బాధ్యతలు వేరైనప్పటికీ సంఘంలో మాత్రం సమస్యల పరిష్కారం కోసమే పని చేయాలని అన్నారు. ప్రధానంగా రహదారి లేక అనేకమంది జిల్లా కేంద్రానికి హైదరాబాద్‌కు సమీప జిల్లాలకు వెళ్లడానికి గ్రామస్తులు ఇబ్బందులు పడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారం రోజుల క్రితం రైల్వే అధికారిని కలిసి రహదారి సమస్య పరిష్కారం చేయాలని కోరగా ఆయన సానుకూలంగా స్పం దించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. కార్మిక సంఘం సీఐటీయూగా మేము దివిటిపల్లి గ్రామ సమస్యల పట్ల ఇప్పటికే కలెక్టర్ ఆర్డీవో ఎంపీడీవో, తహసీల్దార్ ఎమ్మెల్యేను కలిసి సమస్య పరిష్కారానికి వినతి పత్రం అందించామన్నారు. దివిటిపల్లిలో గ్రంథాలయ నిర్మాణం కోసం సభ్యులు సూచించడం సంతోషకరమని, గ్రంథాలయ ఏర్పాటు జరిగితే నేను ఉచితంగా 100 పుస్తకాలు చదవడానికి గ్రంథాలయానికి ఇస్తానని హామీ ఇచ్చారు. మద్యం తాగడం వల్ల జరుగుతున్న అనర్థాలను గ్రామస్తులకు వివరించి మద్యం నిషేధం కోసం ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉందన్నారు. శ్రమదానం ద్వారా గ్రామ స్వచ్ఛ తను కాపాడే యజ్ఞంలో భాగంగా నేను సైతం పాల్గొని సేవలు అంది స్తానని పేర్కొన్నారు. 10 24 కుటుంబాలు ఉన్న ఈ గ్రామంలో చిన్న హెల్త్ సెంటర్ లేకపోవడం విచారకరమన్నారు. అంతేకాకుండా దరిద్ర రేఖకు దిగువన ఉన్న వారికి ఇండ్లు ఇచ్చి ఇక్కడ ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయకపోవడం ఆందోళన కలిగించే విషయమన్నారు. కులమతాలకతీతంగా గ్రామాభివృద్ధికి పాటుపడుతూ కులాంతర వివాహాల ను సైతం ప్రోత్స హించాల్సిన అవసరం ఉందన్నారు. అంతేతప్ప ఏ కులానికి ఆ కులం ఏ మతా నికి ఆ మతం అని కాకుండా అభ్యుదయ భావజాలంతో ప్రతి ఒక్కరూ సమ సమాజ నిర్మాణం కోసం కలిసి రావాలన్నారు. గ్రామాభివృద్ధిలో అధ్యక్ష, కార్య దర్శుల ప్రమేయం బాధ్యత పెరగాలన్నారు. యువతకు క్రీడాస్థలం ఏర్పాటు చేశారు తప్ప అక్కడ ఆ టలు ఆడటం లేదని అన్నారు. చనిపోయిన వారికి చేయూత ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారిని ఆదుకోవడం వంటి నిర్ణయాలు కమిటీ చేయడం ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. అయితే డబ్బులు ఎలా ప్రోగు చేయాలో చూసుకోవాల్సిన బాధ్యత వారికి ఉందన్నారు. ఏ ప్రాంతం అభివృద్ధి జరగాలన్న సమీపంలో రవాణా రైల్వే కంపెనీలు ఉంటే అభివృద్ధి జరుగుతుందని ,మన దగ్గర అన్నీ ఉన్న గ్రామానికి రోడ్డు లేకపోవడం ఆందోళన కలిగించే విషయం అన్నారు. జిల్లా కేంద్రానికి సమీపంలో అంతర్జాతీయ విమానాశ్రయం ఉన్న ఈ ప్రాంతంలో దివిటిపల్లి డబల్ బెడ్ రూమ్ కాలనీకి వెళ్లాలంటే రోడ్ సౌకర్యం లేకపోవడం దారుణం అన్నారు. ముఖ్యంగా ఐటి అమరరాజా వంటి కంపెనీలలో ఉపాధి అవకాశాలు స్థానికులకే కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాల్లో దొంగతనాలు ఫోకరీల బెడద అసాంఘిక కార్యక్రమాలను నివారించడానికి యువత నడుం బిగించాలని అవసరమైతే రాత్రిపూట గస్తీగా తిరిగి బాధ్యులను పట్టుకొని పోలీసులకు అప్పగించాలని పిలుపునిచ్చారు. సంఘం చీలకుండా ఐక్యమత్యంతో ముందుకు కదిలితే గ్రామాభివృద్ధి తధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సురేందర్ రెడ్డి , కార్యదర్శి కార్యాల మోహన్ , గోపి , సుమన్, రాజకుమార్, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

కాన్సీరాంకు ఘన నివాళి

నవతెలంగాణ - నవాబ్‌పేట

మాన్యశ్రీ కాన్షిరామ్ 18వ వర్ధంతి సందర్భంగా నవాబుపేట్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి ధర్మ సమాజ్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల నాయకులు అంబేద్కర్ మాట్లాడుతూ మహనీయులు కాన్సీరాం రాజకీయంగా తనదైనశైలిలో పాత్ర పోషించి బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ఆచర ణలో పెట్టిన ఘనమైన చరిత్రను సొంతం చేసుకున్నారని గుర్తుచేశారు.దేశ రాజ కీయాలలో చెరగని ముద్ర వేసుకుని పేట బ్యాక్‌టు సొసైటీ అనే నినాదంతో ముందుకు సాగుతూ తన ఉద్యోగానికి రాజీనామా చేసి అంబెద్కర్ ఆశయ సాధనలో భాగంగా బహుజన సామాజ్ పార్టీని స్థాపించి దేశంలోనే అతి పెద్ద రాష్ట్రం ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి మాయావతిని నాలుగు సార్లు అధికారంలోకి రావడానికి తన రాజకీయ అనుభవం ఏంటో చూపించిన గొప్ప మహనీయుడుగా పేర్కొంటారని తెలిపారు. అంబేద్కర్ తర్వాత బహుజన వర్గాలకు అండగా నిలిచిన ఘనతను సొంతం చేసుకున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల నాయకులు రామస్వామి ప్రసాద్, రమేష్, శ్రీనివాస్, ఆంజనేయులు,పొన్నాల కుమార్, కరుణాకర్,కార్యదర్శి శ్రీనివాస్, కుమార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విప్లవవీరుడు చేగువేరాకు ఘన నివాళి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

విప్లవ వీరుడు చేగువేరా 57వ వర్ధంతి సందర్భంగా బుధవారం వారి కార్యాలయంలో నివాళులర్పించారు.ఏఐఎస్ఎఫ్ సహాయ కార్యదర్శి సి.రాజు మాట్లాడుతూ..ఈయన ఒక అర్జెంటినా మార్క్సిస్ట్ విప్లవకారుడు, వైద్యుడు, రచయిత, మేధావి, గెరిల్లా నాయకుడు, సైనిక సిద్ధాంతకుడు, క్యూబన్ విప్లవములో ప్రముఖవ్యక్తి. ఆయన మరణించిన తరువాత, అతడి విలక్షణ శైలి కలిగిన ముఖాకృతి ప్రపంచవ్యాప్తంగా విప్లవభావాల సంస్కృతికి ప్రపంచ చిహ్నంగా మారిందని గుర్తు చేశారు. యుక్తవయసులో మెడికల్ విద్యార్థిగా ఉన్న గువేరా లాటిన్ అమెరికా అంతా పర్యటించారు, అక్కడ ఉన్న బీదరికం చూసి పరివర్తన చెందారు. ఈ పర్యటనలలో ఆయన పరిశీలనలతో దేశంలో ధృఢంగా ఉన్న ఆర్థిక తారతమ్యాలు, ఏకస్వామ్య పెట్టుబడిదారీ వ్యవస్థ, నూతన వలసవాదం, సామ్రాజ్యవాద ఫలితమేనని వెనకడుగు వేసిందని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు. రాజశేఖర్. కే.లక్ష్మణ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పవన్. జిల్లా నాయకులు రాజేష్. శంకర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

జీవించడానికే జీవితం

- మానసిక ఒత్తడిని అధిగమించాలి
- ఒత్తిడీకి గురవుతున్న బాల్యం, యువత, వృద్ధులు, నిరుద్యోగులు
- ఆలోచన విధానాలు మార్చుకోవాలి
- చేసే పనిలో ఒత్తిడీకి గురవుతున్న ఉద్యోగులు

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

పోటీ ప్రపంచంలో క్షణం తీరిక లేకుండా నిరంతరం ఏదో ఒక పనిలో నిమగ్నమైన మనిషి జీవితంలో మానసిక ప్రశాంతత లేకుండా పోయింది. ఒత్తిడి కారణంగా మాన సిక ప్రశాంతత కొరవడి అనేక అనర్థాలకు ,రుగ్మతలకు దారి తీస్తోంది. బాల్యం, యువత, వృద్ధులు, నిరుద్యోగులు, మహి ళలు ఇలా అనేక రకాల వారికి ప్రశాంతత కొరవడింది. మానసిక ఒత్తిడీ నుంచి బయట పడాలి. మానసికంగా వా రు ఒత్తిడీకి గురికాకుండా ఉండాలంటే తన ఆలోచన విధానాలలో మార్పులు రావాలి.ముఖ్యంగా ఆలోచన విధానాలు మార్చుకోవాలి. కార్మికులు, మహిళలు, ఐటీ, సాఫ్ట్ వేర్ రంగంలో పనిచేస్తున్న వారు సైతం మానసిక ఒత్తిడికి గురై ప్రాణం మీదికి తెచ్చు కుంటున్నారు. మానసిక ఒత్తిడిని అధిగ మించి ప్రశాంతమైన వాతావరణంలో జీవనం సాగిం చాలనే ఉద్దేశ్యంతో నేడు ప్రపంచ మానసిక ఆరోగ్య దినో త్సవం జరుపు కుంటున్నారు. ప్రతిఏటా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం అక్టోబర్10న జరుపుకుంటాం. మానసిక ఒత్తిడ తో చనిపోతున్న కారణంగా ఈ దినోత్సావాన్ని 1992 నుం చి దీన్ని అమలు చేస్తున్నారు.ప్రపంచ వ్యాప్తంగా 195 దేశా లలో ఈ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటారు. మన శరీర రుగ్మతులలో ఎక్కువ బాగం మానసిక ఆందోళనల వల్ల వచ్చే రోగాలే అధికం వైద్య నిపుణులు చెబుతున్నారు. పాఠ శాలకు పోయే పిల్లలు పరీక్షల్లో మార్కులు తక్కువగా వచ్చా యని ఆందోళన చెందుతుంటారు. పరీక్ష ఫలితాలు రాక ముందే విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు లేకపోలేదు. ఇక పరువు హత్యలు జరుగుతున్నాయి. ప్రేమ వివాహాలు, కులాంతర వివాహాల వల్ల పరువు పోయిందనే కారణం చేత చనిపోతున్న వారు అనేకం. ముఖ్యంగా ఉద్యోగం రాలేదని పోటీ పరీక్షల్లో విజయం సాధించలేదని అనేక మంది ఒత్తిడికి గురై చనిపోయిన ఘటనలు అనేకం ఉన్నా యి. వీటి ని అధిగమించాలంటే ప్రశాంతమైన వాతావరణం కల్గి ఉండాలి. అందుకు తగ్గ దినచర్యతో మనం ముందుకు వెళ్లగలగాలి. మనిషి ఒక దీక్ష పూనాలి. మనుసును ప్రశాంతత వైపు మరల్చాలి. యువత, మహిళలు, పిల్లలు, నిరుద్యోగులు జీవితం అంటే జీవించడానికే తప్పా మరణానికి కాదన్న సూక్తిని ప్రతి ఒకరూ పాటించేలా చూడాలి.





మానసిక ప్రశాంతత కల్గి ఉండాలి

పోటీ ప్రపంచంలో మనకు తెలియకుండానే ఒత్తిడికి గురవుతున్నాం. శాస్త్ర సాంకేతిక రంగంలో ఎంత ఎదిగినా.. మానసిక ప్రశాంతత లేకుండా పోతోంది. దీంతో అనేక మంది ఒత్తిడికి గురై చనిపోతున్నారు.మనిషి పుట్టింది చని పోవడానికి కాదు జీవించడానికి అన్న సూక్తితో ముం దుకు వెళ్లాలి. విద్యార్థులు, యువత, మహిళలు వివిధ రంగా లలో పనిచేస్తున్న వారు మానసిక ప్రశాంతతో జీవనం సాగి ం చా లి.లేనిచోమనిషి మనుగడ ప్రశ్నార్థకంగా మారడం ఖాయం.

- డాక్టర్ కరీం. మానసిక నిపుణులు, సైకాలజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు

ప్రతి గ్రామ పంచాయతీలో గ్రంథాలయం :ఎమ్మెల్యే

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రతి మేజర్ గ్రామ పంచాయతీలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తామని స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎ ఎస్ ఎన్ ఫంక్షన్ హాల్‌లో గ్రంథా లయ సంస్థ చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది. అంతకుముందు మెట్టుగడ్డ లోని జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో ఆయన అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు . ఈ కార్యక్రమానికి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జై మధుసూదన్ రెడ్డి , రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం లోని ప్రతి మేజర్ గ్రామ పంచాయతీలో ఒక గ్రంథాలయం ఏర్పాటు కు కృషి చేస్తానని అన్నారు. పార్టీ కోసం కష్ట పడ్డ ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం లభిస్తుందని, అందుకే బీసీ వర్గానికి చెందిన మహేష్ కుమార్ గౌడ్ కు రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిగా నియమించడం జరి గిందని గుర్తు చేశారు.ఈ జిల్లాలో కూడా కాం గ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో కాపాడేందుకు ఎంతో మ ంది సీనియర్లు కృషి చేశారని, రాబోయే రోజుల్లో వ్య వస్థ పునర్వ్యవస్థీకరణ జరుగుతుందని , రాష్ట్ర మ ంతా కూడా సీనియర్లకు పార్టీ పదవులు లభించే అవ కా శం ఉంటుందని స్పష్టం చేశారు. ఆరోజుల్లో బ్రిటి ష్ పాలనకు , ఇక్కడి నిజాంకు వ్యతిరేకంగా గ్రంథా ల య ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన వ్యక్తి మన పాలమూరు బిడ్డ పల్లెర్ల హను మంతరావు ని, వారు, పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా మరియు మె దక్ ఎంపీ గా పనిచేశారని, వారు ఈ జిల్లా లో గ్రం థాలయ ఉద్యమాన్ని చేసి, రాష్ట్ర వ్యాప్తంగా విస్త రించి, నిజాం కు వ్యతిరేకంగా పోరాటం చేసిన వ్యక్తి అని, అలాంటి మహోన్నతమైన వ్యక్తిని ఈరోజు గ్రంథాలయ చైర్మన్ ప్రమాణస్వీకార మహోత్సవం



సందర్భంగా, గుర్తు చేసుకోవడం, మళ్ళీ ఒకసారి వా రు చేసిన సేవలను ఈ సందర్భంగా మననం చేసు కోవడం సంతోషంగా ఉందని చెప్పారు.మున్సి పా లిటీ నుంచి 8శాతం గ్రంథాలయాలకు కేటాయిస్తే ప్రతి గ్రామంలో, కాలనీ ల్లో గ్రంథాలయాలను స్థా పించి అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. ,రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్, మాట్లాడుతూ పుస్తకాలు సాహిత్యం చదవడం ద్వారా అని జ్ఞాన తెలంగాణను సాధిస్తామని తెలిపారు. ప్రభుత్వం గ్రంథాలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే ప్రాథమిక విద్య కు బడ్జెట్లో ప్రభుత్వం అధిక నిధులు కేటా యించిందని తెలిపారు .విద్యా కమిషన్ ఏర్పాటు చేయడం ఒక శుభ పరిణామంగా అభివర్ణించారు. ప్రతి గ్రంథాలయంలో 80 వేల పుస్త కాలు అందు బాటులోకి తెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రదాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ఎన్.పీ.వెంకటేష్ , మారేపల్లి సురేందర్ రెడ్డి, మిథున్ రెడ్డి, సతూర్తారు చంద్రకుమార్ గౌడ్, నారాయణ పేట గ్రంథాలయ చైర్మన్ వి.విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డీసీసీ ప్రధాన కార్య దర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, అమరేందర్ రాజు, అజ్మత్ అలి, హన్వాడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీ.మహేందర్, డీసీసీ కార్యదర్శి టంకర కృష్ణయ్య యాదవ్, నాయ కు లు ఫయాజ్ , ఎస్సీ సెల్ సాయిబాబా, ఐఎన్టి సీయూ రాములు యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, అవేజ్, చర్ల శ్రీనివాస్ , శివప్రసాద్ రెడ్డి, జేసిఆర్, పోతన్ పల్లి మోహన్ రెడ్డి. ధర్మ పూర్ నర్సింహ్మారెడ్డి , మహబూబ్ నగర్ పురపాలక సంఘం కౌన్సిలర్లు , నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వందశాతం రుణాలు అందేలా చూడండి

- అర్హత కలిగి రుణమాఫీ కాని వారి వివరాలు ఇవ్వండి
- ఎన్.పీ.ఏ. ఖాతాల విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



నవతెలంగాణ - జడ్చర్ల

నియోజకవర్గం లో రుణమాఫీ జరిగిన రైతుల్లో నూటికి నూరు శాతం మందికి మళ్లీ ఖరీఫ్ పంట రుణాలను అందించాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి బ్యాంకర్లను కోరారు.బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన నియో జకవర్గ స్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు.రూ.2 లక్షలకు లోపు మాఫీ కాని రుణా లు, రూ.2 లక్షలకు పైబడి ఉన్న పంట రుణాల వివ రాలను తనకు వెంటనే ఇవ్వాలని రుణమాఫీ వస్తు ందన్న ఆశతో రుణమొత్తాలు చెల్లించక ఎన్.పీ. ఏలుగా మారిన కార ణంగా రుణమాఫీ కాని రైతుల ఖాతాల వివరాలను కూడా తనకు ఇవ్వాలని కోరారు. నియోజకవర్గంలో అర్హత కలిగిన ప్రతి రైతుకు రుణమాఫీ అయ్యేలా తాను ప్రభుత్వ పెద్దలతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం సూచి ంచిన విధంగా రూ.2 లక్షలకు లోపు రుణాలు ఉన్నా రుణమాఫీ కాని అన్ని ఖాతాల వివ రాలు తనకు కావాలని కోరారు. ఎన్.పీ.ఏలుగా మా రిన కార ణంగా రుణమాఫీ జరగని రైతుల ఖాతాల వివరాలు కూడా తనకు ఇస్తే వాటి విషయం గురించి కూడా మాట్లాడి అలాంటి ఖాతాలకు చెందిన రైతు లకు రుణాలు మాఫీ చేయించేందుకు ప్రయ త్నిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం రూ.2 లక్షలకు పైబడి రుణాలు కలిగిన రైతులకు కూడా రుణమాఫీ చేయాలనే ఉద్దేశ్యంలో ఉన్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎల్పీ సమావేశంలో చెప్పడం జరి గిందని వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే రూ.2 లక్షల కు పైగా రుణాలు కలిగిన రైతులు అదనపు మొత్తాలను బ్యాంకులకు చెల్లిస్తే రూ.2 లక్షల రుణ మాఫీని ప్రభుత్వం విడతల వారీగా అమలు చేయనుందని పేర్కొన్నారు. బ్యాంకర్లు రైతులకు అదనపు మొత్తాలను కట్టించుకున్న తర్వాత రుణ మాఫీకి అర్హత పొందిన రైతుల జాబితాలను సిద్ధం చేయాలని సూచించారు. భార్యాభర్తలు వేర్వేరుగా రెండు బ్యాంకుల్లో తీసుకున్న రుణాల మొత్తం రూ.2 లక్షల కంటే ఎక్కువైనప్పుడు కూడా రుణమాఫీ కాలేదని బ్యాంకర్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, రెండు ఖాతాల్లో ఏదో ఒక ఖాతాలో అదనపు రుణ మొత్తం మేరకు రుణాన్ని తిరిగి కట్టించుకోవడం ద్వారా ఆ కుటుంబం రుణమాఫీకి అర్హత పొందేలా చూడాలని అనిరుధ్ రెడ్డి కోరారు. నియోజకవర్గంలో రుణమాఫీ జరిగిన రైతుల్లో 80 నుంచి 85 శాతం మంది రైతులకు మళ్లీ రుణాలు ఇచ్చామని బ్యాంకర్లు చెప్పగా 100 శాతం రైతులకు తిరిగి పంట రుణాలు ఇవ్వాలని ఆదేశించారు. బ్యాంకర్లు రైతుల పట్ల మృదువుగా వ్యవహరించాలని, వారికి రుణమాఫీ జరగని పక్షంలో మాఫీ జరగకపోవడానికి ఉన్న నిజ మైన కారణాలనే వివరించి చెప్పాలని సూచించారు. రూ.2 లక్షలకు లోపు రుణాలు కలిగి ఉన్న వారిలో ఎంత మందికి రుణమాఫీ జరగలేదనే వివరాలు బ్యాంకర్ల వద్ద కూడా లేకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. వ్యవసాయశాఖ ద్వారా రుణమాఫీపై చేపట్టిన 10 రోజుల స్పెషల్ డ్రైవ్‌ను కొనసా గించాల్సిందేనని, రైతుల నుంచి అన్ని వివరాలను తీసుకోవాల్సిందేనని చెప్పారు. ఈ విషయంలో వెనక డుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేసారు. రైతులకు రుణాలు ఇవ్వడంలో బ్యాంకులు ఉదారంగా వ్యవ హరించాలని ఇదివరకు సమర్పించిన వివరాల కోసమే మళ్లీ మళ్లీ వారిని తిప్పించుకోవడం, రైతు లతో కసురు కోవడం లాంటివి చేయకూడదని అని రుధ్ రెడ్డి హితవు చెప్పారు. ఈ సమావేశంలో జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రైవేటు బ్యాంకుల ప్రతినిధులతో పాటుగా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ భాస్కర్, వ్యవసాయశాఖ ఏడీఏ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి ..

పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని ఎమ్మెల్యే అని రుధ్ రెడ్డి అన్నారు. బుధవారం బాదే పల్లి వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా జ్యోతి అల్వాల్ రెడ్డి,వైస్ చైర్మన్‌గా మాచారం రాజేం దర్ గౌడ్, 2 మంది డైరె క్టర్లు ప్రమా ణ స్వీకారం చేశా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మె ల్యే అని రుధ్ రెడ్డి , మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్ల కొత్వాల్ , మహ బూబ్ నగర్ మార్కెట్ చైర్మన్ అనిత రెడ్డిలు హాజరై నూతన చైర్ పర్సన్, వైస్ చైర్మన్‌చ,12 మంది డైరెక్టర్లను సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ మార్కెట్‌కు ధాన్యం తీసుకొని వచ్చిన రైతులకు మం చి సేవలు అందించాలని కోరారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి అవకతవకలు జరగ కుండా రైతులకి సరైన పరిపాలన అందించాలని సూచించారు. మార్కెట్ యార్డ్ లో రైతులకి అన్ని సౌకర్యాలు కల్పిస్తూ వారికి ఇబ్బందులు కలుగకుండా చూ డాలని అన్నారు. నూతన పాలకమండలి మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.





చెప్పులు కుట్టే వారికి.. రూ. లక్ష రుణం ఇవ్వాలి : కేవీపీఎస్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

చెప్పులు కుట్టుకుంటూ జీవనం కొనసాగిస్తున్న వారందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష రుణం ఇవ్వాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం కురుమయ్య డిమాండ్ చేశారు. బుధవారం కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చర్మకారుల సంఘం జిల్లా సదస్సును సీఐటీయూ కార్యాలయంలో వెంకట్ రాములు, నగేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ చెప్పులు కుట్టే వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూ పాయల లోన్ ఇవ్వాలని, టూల్ కిడ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బ హుళ జాతి కంపెనీల వల్ల రకరకాల చెప్పులు మార్కెట్లోకి విచ్చలుడిగా రావడం వల్ల, చర్మ కారులు తయారు చేసిన చెప్పులకు గిరాకి లేకుండా పో యిందని వృత్తే కను మరుగయ్యే పరిస్థితి ఉందని అన్నారు. చర్మకారులు కుట్టే చెప్పులకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జడ్చర్ల మం డలం పోలేపల్లి దగ్గర ఉన్న లెదర్ పార్క్ ను పనులు ప్రారంభిస్తే దళిత నిరు ద్యోగ యువతీ యువకులకు వెయ్యి మందికి పని కల్పించవచ్చని అన్నారు. కానీ పాలకులు పట్టిం చుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం చర్మకారులు, పట్టణాల్లో సంతల్లో, తెగిపోయిన చెప్పులు కుట్టడం, బూట్లకు పాలిష్ వేయడం వంటి పనులు చేయడం వల్ల కుటుంబ పోషణ కష్టంగా మారిందని అన్నారు. వారికి టూల్ కిడ్స్ ఇచ్చి, పట్టణాల్లో అడ్డాల దగ్గర, బంకులు ఏర్పాటు చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. చర్మకారుల సమస్యలు పరిష్కారమయ్యేందుకు మండల స్థాయిలో కమిటీలు వేసి, జిల్లా స్థాయిలో జరిగే భారీ ధర్నాకు తరలిరావాలని కోరారు. రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు మద్దతుగా మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఆఫీసు నుంచి 16శాతం నిధులు గత మూడు నాలుగు సంవ త్సరాల నుంచి ఎస్సీ కార్పొరేషన్ చెల్లించవలసిన నిధులు రూ.52 లక్షలబకాయిలు ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించి ఇయర్ మార్క్ ఫండ్ కింద చర్మకారులకు ఒక్కొక్కరికీ లక్ష రూపా యల లోన్ లోను ఇస్తే, తోలు, అధునాతన టెక్నాలజీ, కొనుక్కొని వృత్తిని కొన సాగించడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. చెప్పులు కుట్టే వా రంతా దళితులు, ఆర్థికంగా ఎనకబడినవారు కావున ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి వారిని ఆదుకోవాలని కోరారు. పని చేస్తు న్నప్పుడు రంపం శరీరానికి తగిలి గాయా లైనప్పుడు వారి పరిస్థితి దుభరంగా మారుతుందని అన్నారు. చర్మ కారులు ఆదుకునేందుకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో చర్మకారుల చర్మకారుల నాయకులు పెంటయ్య, మహేందర్, మనో హర్ , రామచంద్రయ్య, పాలమూరు రాములు, మన్నెంకొండ, రమేష్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

జీ పీ దుకాణాలకు టెండర్లు వేస్తాం

- గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి



నవతెలంగాణ - మరికల్

మరికల్ గ్రామపంచాయతీ దుకాణాలకు టెండర్లు వేస్తామని మరికల్ గ్రామపంచాయతీ కార్య దర్శి శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు. మరికల్ పట్టణంలో గ్రామ పంచాయతీ స్థలాల్లో గుట్టుగా దుకాణాలు కట్టుకు న్నారని బుధ వారం నవ తెలంగాణ దిన పత్రికలో వచ్చిన మండల అధికారుల సమీక్ష సమావేశంలో వార్తకు మరి కల్ గ్రామపంచాయతీ అధికారులు స్పందించారు. బుధవారం మరికల్‌లో స్థానిక విలేకరులతో మరికల్ గ్రా మ పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ అధికారుల ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ స్థలాల్లో నిర్మాణం చేసుకున్న దుకాణదారులకు నోటీ సులు కూడా అందజేయడం జరిగిందని వివరించారు. ప్రస్తుతం కొన సాగుతున్న దుకాణదారులను తప్పనిసరిగా ఖాళీ చేయాలని చెప్పడం కూడా జరిగి ందన్నారు. దసరా పండగ అనంతరం వారం రోజుల్లోపు గ్రామ పంచాయతీ దుకాణాలకు టెండర్లు వేయడం జరుగుతుందని తెలిపారు.

వైభవంగా అమ్మవారి కల్యాణోత్సవం



బాలానగర్ :

దసరా పండగ సందర్భంగా దేవీ నవ రాత్రుల ఉత్సవంలో భాగంగా బుధవారం పెద్ద రేవల్లి గుట్టపై లక్ష్మీ నారాయణ స్వామి కళ్యాణ మండపంలో ఏడవ రోజు దేవీ నవ రాత్రి ఉత్సవాల సంద ర్భంగా అమ్మవారి కళ్యాణో త్సవంను ఘ నంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ సాదు వెంకట్ రెడ్డి పెద్దల సహకారంతో కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి నలుమూలల నుంచి భక్తులు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నవతెలంగాణ
2
వనపర్తి
గురువారం అక్టోబర్ 10, 2024 www.navatelangana.com

పట్టాలిచ్చిన వారికి పొజిషన్ చూపించాలి

• సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండల కేంద్రంలో గతంలో పేదలకు ఇచ్చిన పట్టాలకు పొజిషన్ చూపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్ డిమాండ్ చేశారు. బుధవారం సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహ రికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జబ్బార్ మాట్లాడుతూ 2008లో సర్వే నంబర్ 281/2 నుండి 288/2 వరకు 16 ఎకరాల స్థలంలో 1200 మంది పేదలకు పట్టాలిచ్చిన ప్రభుత్వం ఇప్పటివరకు స్థలాలు చూపించలేదన్నారు. పొజిషన్ చూయించి పేదలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్య క్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఎస్.రాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీఎస్.గోపి, భారతీయుడు, రాములు, సామెల్, వెంకటేష్, కృష్ణయ్య, లబ్ధిదారులు పాల్గొన్నారు.

వరి పంటల పరిశీలన

నవతెలంగాణ-వీపనగండ్ల



మండల పరిధిలోని వల్లభాపురం గ్రామంలో రైతులు సాగు చేసిన వరి పంటలను బుధవారం మండల వ్యవసాయ శాఖ అధికారి డాకేశ్వర్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంటలకు ఆకుముడత పురుగు, సుడిదోమ తెగుళ్లు సోకుతున్నాయన్నారు. వాటి నివారణ కోసం రైతులు వ్యవసాయాధికారులు సూచించిన మందులను పిచికారి చేయాలన్నారు. ఆయన వెంట ఏఈఓ విజయ్ గౌడ్, రైతులు గట్టయ్య రాంబాబు, సత్తయ్య తదితరులు ఉన్నారు.

మాతా శిశు మరణాలు తగ్గించాలి : కలెక్టర్

నవతెలంగాణ-వనపర్తి

మాతా శిశు మరణాలు తగ్గించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మాతా శిశు మరణాలు, సంరక్షణ చర్యలపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. జనవరి నుంచి సెప్టెంబర్ వరకు 4 మాతృ మరణాలు చోటు చేసుకోగా, ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు 56 శిశు మరణాలు సంబవించాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కమిటీ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హై రిస్క్ ఉన్న గర్భిణుల ఆరోగ్యంపై మెడికల్ ఆఫీసర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, తప్పనిసరిగా పూర్వ ఆరోగ్య పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకోవాలని అవే విషయాలు ఏఎన్‌సీ చెకప్‌లో నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా హై రిస్క్ ఉన్న గర్భిణులకు ఈసీజీ సైతం చేయాలని సూచించారు. జిల్లాలో ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు జరిగిన శిశు మరణాల పూర్తి వివరాలు ఇవ్వాలని ప్రోగ్రాం ఆఫీసర్‌ను ఆదేశించారు. వీపనగండ్ల, మరికొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఎక్కువ శాతం సీసెక్షన్ ద్వారా ప్రసవాలు ఎందుకు జరుగుతున్నాయని ప్రశ్నించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్ నియామకం జరిగినందున అదేవిధంగా లేబర్ వార్డులో ఎయిర్ కండీషన్‌తో పాటు మౌలిక సదుపాయాలు కల్పించినందున ఇక నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరగాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లతో సమావేశాలు నిర్వహించి మొదటి ఏఎన్‌సిలు తప్పని సరిగా నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు.

రక్తం నిల్వల కొదువ ఉండొద్దు

జిల్లాలో రక్తదాన శిబిరాలు, అవగాహన సదస్సులు నిర్వహించి రక్తం నిల్వలకు కొదవ లేకుండా చూసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్లో కలక్టర్ అధ్యక్షతన రెడ్ క్రాస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అత్యవసరంగా రక్తం అవసరం వచ్చినప్పుడు ఇబ్బందులు లేకుండా అన్ని రకాల గ్రూప్‌ల యూనిట్లు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. అత్యవసరంగా రక్తం అవసరమైతే erak-tkosh.mohfw.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

సామాజిక, ఆర్థిక ముఖచిత్రం పుస్తకావిష్కరణ

తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖ చిత్రం 2024 పుస్తకాలను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్లో ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా ప్రణాళికాధికారి భూపాల్ రెడ్డి, జెడ్పీ సీఈఓ యాదయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జయ చంద్రమోహన్, గైనకాలజిస్ట్ డా.కిరణ్మయి, రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ సయ్యద్ కలం పాషా, జిల్లా కోఆర్డినేటర్ ఆర్. రాజేందర్ కుమార్, కార్యదర్శి కృష్ణసాగర్, సభ్యులు యాదగిరి, తిర్మలేష్, స్వచ్ఛంద సంస్థ నుంచి చిన్నమ్మ థామస్, డా.సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

వక్ఫ్ ఆస్తులను రక్షించాలి

• ఆవాజ్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జబ్బార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎండీ.జబ్బార్

నవతెలంగాణ-ఆత్మకూర్

వక్ఫ్ ఆస్తులను రక్షించాలని ఆవాజ్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ.జబ్బార్ డిమాండ్ చేశారు. బుధవారం ఆత్మకూరు పట్టణంలోని ఎంజీ గార్డెన్‌లో అవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గాయాషొద్దీన్ అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నేడు మైనార్టీల పరిస్థితి రోజురోజుకు దిగజారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. 12 శాతం రిజర్వేషన్ అమలు చెయ్యలేదని 4శాతం రిజర్వేషన్ కోర్టులో నడుస్తోందన్నారు. ఈ దేశంలో వాక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంత మౌతున్నా అధికారులు పట్టించుకోవడములేదన్నారు. ఆత్మకూరులో పాత స్మశానవాటిక నుంచి రోడ్ వేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని వాటిని అడ్డుకోవాలని అధికారులను కోరారు. పట్టణ ప్రాంతాల్లో నివాస గృహాలు లేక అద్దె చెల్లించక ఇబ్బందులు పడుతున్న వారికి పక్కగృహాలు ఇవ్వాలని, ముస్లిం యువకులకు కార్పొరేషన్ ద్వారా రూ.2 లక్షల వరకు, చిరువ్యాపారాస్తులకు బేశరత్‌గా లోన్లు ఇవ్వాలని, ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో మేమేంతో మాకు అంత బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో మావాటా మాకు దక్కాలని లేకుంటే అవాజ్ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడ్తామని హెచ్చరించారు. అవాజ్ కమిటీ జిల్లా కార్యదర్శి ఎండి.ఖాజా మాట్లాడుతూ ముస్లింలు రోజు వారి జీవనం కష్టంగా గడుపుతున్నారని వారికి, చిరువ్యారస్తులకు లోన్లు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో ఎండీ. ముజాహిద్, ఎండీ.ఫయాజ్, ఎండీ. సిరాజ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలి

• జిల్లా పంచాయతీ రాజ్‌శాఖ అధికారి సురేష్



సమావేశంలో మాట్లాడుతున్న సురేష్

నవతెలంగాణ-వీపనగండ్ల

అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి సురేష్ అన్నారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలు, చిన్నారులు తప్పనిసరిగా తీసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. అంగన్వాడీ టీచర్లు ఆయాల సేవలు వెలకట్టలేనివన్నారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి, ఉద్యోగ విరమణ పొందుతున్న మండలంలోని అంగన్వాడీ ఆయాలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాణి, ఎంపీడీవో శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి దర్గా, అంగన్వాడీ టీచర్లు సుగుణబాయ్, కమల, మహేశ్వరి, పారిజాతం తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు సరికాదు: మాజీ మంత్రి

నవతెలంగాణ- వనపర్తి

మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డిల అరెస్టు సరైనది కాదని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రావుల చంద్రశేఖర్ రెడ్డి, ఆల వెంకటేశ్వర రెడ్డి బుధవారం తీవ్రంగా ఖండించారు. కొడంగల్ నియోజకవర్గంలో ఫార్మా ఇండస్ట్రీ కోసం రైతుల దగ్గర భూసేకరణను వ్యతిరేకిస్తూ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి నాయకత్వంలో చేపట్టిన పాదయాత్రను భగ్నం చేస్తూ పోలీసులు అరెస్టు చేసి కొత్తకోట పోలీస్ స్టేషన్‌కు తరలించడాన్ని నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. పోలీస్ స్టేషన్‌లో ఉన్న నాయకులకు సంఘీభావం తెలిపారు. కార్పొరేట్ వ్యవస్థతో కుమ్మక్కై రైతులను ముంచుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చర్యలను తీవ్రస్థాయిలో వ్యతిరేకించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మాజీ ఎంపీపీ మౌనిక, విశ్వేశర్, చెన్నకేశవరెడ్డి, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ తదితరులు ఉన్నారు.

స్థానిక సమస్యలపై సీడీపీవోకు వినతి

నవతెలంగాణ-వనపర్తి

స్థానిక సమస్యలపై ఐసీడీఎస్ సీడీపీఓ హజీర బేగంకు వినతిపత్రం అందజేసినట్లు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు పుట్ట ఆంజనేయులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 7 నెలల సెంటర్ అద్దె బకాయి ఉన్నాయని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కుక్కర్స్, సిలిండర్స్ పొయ్యిలు వంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. టీచరు వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వినత్ పత్రం ఇచ్చిన వారిలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నారాయణమ్మ, ప్రాజెక్టు అధ్యక్షులు జ్యోతి, నాయకులు రమాదేవి, రమ, విజ్జులత, భాగ్యలక్ష్మి, విజయ తదితరులు పాల్గొన్నారు.

చేగువేరా, కాన్షీరామ్‌లకు ఘననివాళి

నవతెలంగాణ -వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో బుధవారం మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్, ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రపంచ విప్లవ సేనాని చేగువేరా, బహుజన చైతన్య దీపిక కాన్షీరామ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజారాం ప్రకాష్ మాట్లాడుతూ విప్లవాల జ్ఞాన తోట, చైతన్య నిప్పుకణిక, యువతరానికి స్ఫూర్తి చేగువేరా అన్నారు. బహుజన స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మజ్యోతిరావుపూలే, రామస్వామి నాయకర్ నారాయణగురు ప్రబోధాలను రాజ్యాధికారం వైపు నడిపించి విజయాలు సాధించిన వ్యక్తి మాన్యశ్రీ కాన్షీరామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కవి బూరోజుగిరి రాజాచారి, కవి, వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటి నరసింహశర్మ, జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గంధం నాగరాజు, తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, ప్రజా గాయకుడు బాలెమియా, వివిధ సంఘాల నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

చేగువేరా ఆశయ సాధనకు పోరాడుదాం : సీపీఐ

ప్రపంచ విప్లవయోధుడు చేగువేరా కలలుగన్న ధనిక, పేదలు అన్న తేడాలేకుండా సమ సమాజ ఆశయ సాధన కోసం పోరాడాలని సీపీఐ జిల్లా నా యకులు పిలుపునిచ్చారు. చేగువేరా వర్ధంతి బుధవారం వనపర్తి సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్, సీపీఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు యత్తం మహేష్ పాల్గొన్నారు.

బడుగు బలహీనవర్గాల అభివృద్ధే ధ్యేయం: ఎమ్మెల్యే శ్రీహరి

నవతెలంగాణ-ఆత్మకూరు



కల్యాణలక్ష్మీ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే వాకిటి

బడుగు బలహీనవర్గాల అభివృద్దే ధ్యేయమని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం ఆత్మకూరు పట్టణంతో పాటు మండలంలో నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా బాలకిష్టపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆత్మకూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కల్యాణలక్ష్మీ షాదిముబారక్ చెక్కులను 32 మంది లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా ఆత్మకూరు మున్సిపాలిటీకి మంజూరైన సిలిండర్ సబ్సిడీ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందన్నారు. ఆత్మకూరు మండలానికి చెందిన 4,174 మంది రైతులకు రూ.4.53 కోట్ల రుణమాఫీ జరిగిందన్నారు. అదేవిధంగా మండలానికి 3,447 మందికి రూ.500కే గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పత్రాలు మంజూరు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ షేక్ చాంద్ పాషా, మండల అభివృద్ధి అధికారి సుజాత, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి, మున్సిపల్ కౌన్సిలర్ చెన్నయ్య, తబ్సుమ్ మోసిన్, రామకృష్ణ, బాలకిష్టపురం మాజీ సర్పంచ్ తుకారం నాయక్, మాజీ వార్డ్‌మెంబర్ చిరంజీవి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కేశం నాగరాజు గౌడ్, ఆత్మకూరు మండల అధ్యక్షుడు పరమేష్, పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు, మాజీ అధ్యక్షుడు రహమతుల్లా, జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

మెడిసిన్ విద్యార్థినికి సన్మానం



విద్యార్థిని వర్షను సన్మానిస్తున్న యాదవ సంఘం నాయకులు

నవతెలంగాణ -పెబ్బేరు

పెబ్బేరు మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన జేసీబీ కొండల్ యాదవ్ కూతురు ఆడెం వర్ష నీట్‌లో 495 మార్కులు సాధించి హైదరాబాద్‌లోని టీఆర్ఆర్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. బుధవారం యాదవ సంఘం నాయకులు వర్షను అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్‌లో మంచి వైద్యురాలిగా సేవలందించి కుటుంబానికి, గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం పెద్దలు, మాజీ సర్పంచ్ నాగేశ్వరమ్మ, గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడు ఆడెం బీచుపల్లి యాదవ్, నాగన్న రాముడు, నరసింహ, చిన్న రాముడు, కురుమన్న, రాఘవేంద్ర, రాజు, మల్లేష్, నాగరాజు, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ఆవరణ పరిశుభ్రం

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు పట్టణంలోని చెంచువాడ ప్రాథమిక పాఠశాల ఆవరణను బుధవారం అక్కి శ్రీనివాస్‌గౌడ్ సొంత ఖర్చులతో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెంచువాడ పాఠశాల ఆవరణలో కంపచెట్లు పెరిగి, చెత్త చెదారం, మట్టి దిబ్బలతో అపరిశుభ్రంగా మారడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందుకుగాను తన సొంత ఖర్చులతో కంపచెట్లు, మట్టిదిబ్బలను తొలగించి పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేశానన్నారు. పాఠ శాలలను అభివృద్ధి పథంలో తీర్చిదిద్దితే విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప నాయకులు, విద్యావేత్తలుగా తయారై దేశాభివృద్ధికి కృషి చేస్తారని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేసిన అక్కి శ్రీనివాస్ గౌడ్‌ను ప్రధానోపాధ్యాయుడు దాసరి చిన్నరాములు అభినందించి విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

మైసమ్మ విగ్రహప్రతిష్ఠలో ఎమ్మెల్యే జీఎంఆర్



నవతెలంగాణ -మదనాపురం

మదనాపురం మండలం ఎర్రగట్టులో మూడు రోజులుగా నిర్వహిస్తున్న మైసమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం ఈ వేడుకల్లో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, మండల నాయకులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు.

సీఎం సభకు తరలిన డీఎస్సీ అభ్యర్థులు



జెండా ఊపి బస్సులను తరలిస్తున్న అదనపు కలెక్టర్ గంగ్వార్

నవతెలంగాణ- వనపర్తి

డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులు సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకునేందుకు బుధవారం హైదరాబాదుకు బయలుదేరారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుంచి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ జిల్లాలోని అభ్యర్థులను మూడు ప్రత్యేక బస్సుల్లో జెండా ఊపి సాగనంపారు. హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో సీఎం రేవంత్‌రెడ్డి కొత్త టీచర్లుగా ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారు. వనపర్తి జిల్లా నుంచి మొత్తం మూడు బస్సుల్లో 123 మంది ఎంపికైన అభ్యర్థులు హైదరాబాద్‌కు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, ఏవో భాను ప్రకాష్, తాసీల్దార్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండలంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని కలిశారు. హైదరాబాదులోని సచివాలయంలో ఎమ్మెల్యేను కలిసి మండలంలో అభివృద్ధి పనులపై చర్చించినట్లు జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్‌సాగర్, నాయకులు సురేందర్‌గౌడ్, రంజిత్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మోతే రాములు తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతిని భావితరాలకు అందించాలి

• కలెక్టర్ ఆదర్శ్ సురభి

• కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబురాలు





నవతెలంగాణ-వనపర్తి

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను భావి తరాలకు అందించటానికి బతుకమ్మ పండుగను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం కలెక్టరేట్ ఆవరణలో బతు కమ్మ సంబురాలను ఘనంగా నిర్వహిం చారు. స్వయం సహాయక మహిళా సం ఘాలు, మెప్మా, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మహిళా సిబ్బంది తీరొక్క పువ్వులతో బతుకమ్మలను తయారు చేసి ఐడిఓసి ప్రాంగణానికి తెచ్చారు. బతుకమ్మలకు కలెక్టర్ అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, నగేష్‌లతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ ఆట పాటలతో అలరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రజలకు బతు కమ్మ, విజయదశమి శుభాకాంక్షలు తెలి పారు. ఈ వేడుకల్లో జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ పీడీ ఉమాదేవి, డీఎస్ఓ డీఓ సుషిత, జిల్లా సంక్షేమధికారి లక్ష్మమ్మ



ఇతర జిల్లా శాఖల అధి కారులు, మెప్మా రెవెన్యూ మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

వీపనగండ్లలో..

వీపనగండ్ల: మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో బుధవారం మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు బతుకమ్మ సంబురాలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆడిపాడారు.



బాధితుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా, మండల పరిధిలోని కాశీంనగర్ నాగమ్మ తండాలో మాజీ సర్పంచ్ గోపాల్‌నాయక్ సోదరుడు చందునాయక్ మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సంతాపం తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. బీఆర్ఎస్ నాయకుడు చందునాయక్ తండ్రి బాల్యానాయక్ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం

నవతెలంగాణ- వనపర్తి

మాజీ వైస్ చైర్మన్ శ్రీధర్ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ నాయకుడు, మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వనపర్తి పట్టణంలోని 33వ వార్డు ప్రజలు అత్యధికంగా పన్నులు కట్టారని తెలిపారు. అత్యల్పంగా పనులు చేపట్టినట్లు 30వ వార్డు నిలిచిందని అదీ శ్రీధర్ అసమర్థత వల్లేనని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధిగా ఉండి వీధి లైట్లు వేయించకుండా అధికారం పోయాక ఇప్పుడు వీధిలైట్లు కావాలని ప్రజావాణికి పోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు.

సరస్వతీ దేవిగా అమ్మవారు

నవతెలంగాణ- పెబ్బేరు

దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా పెబ్బేరు పురపాలక కేంద్రంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో నెలకొల్పిన దుర్గామాత బుధవారం సరస్వతీదేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు.

మదనాపురం: మండలంలోని అజ్జకోలు గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవికి యువకులు,గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో యువకులు విష్ణు,కావలి అశోక్,బాల్ రాజ్, శ్రీను, నరసింహ గౌడ్, లక్ష్మి నారాయణ,శివ తదితరులు ఉన్నారు.

3

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నాగర్‌కర్నూల్

గురువారం | అక్టోబర్ 10, 2024 | www.navatelangana.com



రైతు భరోసా అమలు చేయకుంటే ఆందోళన

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

నవతెలంగాణ-బల్మూరు

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం కావస్తున్న రైతులకు రైతు భరోసా పూర్తిస్థాయిలో అమలు జరపనిచో ఆందోళనలు చేస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరకాలం గడిచి పోతున్న రైతుల ఖాతాలో భరోసా డబ్బులు జమ చేయకుండా కాలయాపనం చేస్తున్నదని విమర్శించారు. రైతులకు వ్యవసాయ పెట్టుబడి డబ్బులు జూన్‌లో వేయాల్సి ఉన్నప్పటికి రైతు భరోసా డబ్బులను ఇప్పటివరకు వేయకపోవడంతో రైతులు నిరాశ నిస్పృహాలకు గురవుతున్నారన్నారు. రైతులకు భరోసా డబ్బులు అకౌంట్‌లో ఎప్పుడు వేస్తారో చెప్పాలన్నారు. పెట్టుబడికి డబ్బులు లేక మూడు రూపాయల మిత్తితో ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పులు తెచ్చి పెట్టాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల బాధలను అర్థం చేసుకొని రైతు భరోసా డబ్బులు దసరా లోపు విడుదల చేయాలన్నారు. లేనిచో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 50శాతం రైతులకు ఈ రాష్ట్రంలో రెండు లక్షల రుణమాఫీ కాక బ్యాంకుల చుట్టూ తిరిగి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పాసు బుక్కులు తీసుకొని ఆఫీసుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న సమాధానం చెప్పే నాధుడే లేరన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రెండులక్షల రుణాలు తీసుకున్న ప్రతి రైతుకు వారి అకౌంట్‌లో రుణమాఫీ జమ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ్య నాయక్, మండల కార్యదర్శి శంకర్ నాయక్, లాల్ అహ్మద్, నాయకులు మహేందర్, ఆంజనేయులు, స్వామి, బాబర్, బాలునాయక్ పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు సన్మానం



నవతెలంగాణ-అచ్చంపేట

నాగర్‌కర్నూల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్ న్యాయవాదిని బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శాలువాతో సన్మానించారు. గ్రంథాలయం చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో గ్రంథాలయాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచిచారు. పాఠకులకు సమాచారాన్ని చేరవేసే గ్రంథాలయాలు అభివృద్ధి చేయాలన్నారు.

నల్లమల్ల బిడ్డలకు ఉపాధ్యాయ ఉద్యోగాలు

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



మండల పరిధిలోని నల్లమల్ల ప్రాంతంలో ఉన్న చంద్రబండతండాకు చెందిన మూడవత్ దశరథం, కేతావత్ సౌందర్యలకు ఎస్‌జీటీ పోస్టులో ఉపాధ్యాయులుగా నియమితులయ్యారని జడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, చంద్రబండ తండా మాజీ సర్పంచ్ రామ్ నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం నీళ్ల, నిధులు, నియామకాలను తుంగలో తొక్కి అన్యాయం చేసిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్య యొక్క ప్రాముఖ్యతను తెలపడానికి ప్రత్యేక పాఠశాలను, గ్రామాలలో మూతబడుతున్న పాఠశాలను తిరిగి ప్రారంభించడానికి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించిందన్నారు. ప్రతి డిపార్ట్‌మెంట్‌లో దశల వారీగా ఉద్యోగ నియమాకాలు చేయడానికి ప్రణాళికలు తయారు చేస్తుందన్నారు. నల్లమల్ల ప్రాంతానికి చెందిన మూడవత్ దశరథంకు పుష్పగుచ్ఛమిచ్చి సన్మానించారు. అలాగే కేతావత్ సౌందర్యకు ఫోను ద్వారా అభినందించారు.

నేటి నుంచి తాలూకా స్థాయి కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

విజయదశమి నవరాత్రులు, దీపావళి పండుగను పురస్కరించుకొని గురువారం నుంచి కబడ్డీ పోటీలను సాతాపూర్ గ్రామపంచాయతీ దగ్గరలోని మినీ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు తాలూకా జూపల్లి యువసేన నాయకులు, గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు శివరాజేశ్వరరావు సహకారంతో నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు ఆరిపల్లి అర్జున్, బోడ శేషయ్య, ఆంజనేయులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.20వేలు, రెండవ రూ.10వేలు, మూడవ బహుమతి రూ.5వేలు అందజేస్తామని తెలిపారు. పోటీలో పాల్గొనే వారు రూ.500 రుసుము చెల్లించి పోటీలో పాల్గొనాలని కోరారు. ఆసక్తి గల కబడ్డీ టీం జట్లు ఈ క్రింది నెంబర్ల 8184844704, 814315468, 950219099, 9014005102, 9490146352 సంప్రదించాలని కోరారు.

సరస్వతీమాతగా వాసవాంబ

- జిల్లా ప్రధాన న్యాయమూర్తికి పూర్ణకుంభంతో స్వాగతం



నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో నిర్వహిస్తున్న 54వ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం వాసవి కన్యకా పరమేశ్వరి మాత సరస్వతీ రూపంలో అలంకరించారు. ఈ సందర్భంగా పూజకు హాజరైన జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి రాజేష్ బాబుకు ఉత్సవ కమిటీ అధ్యక్షులు హరిబాబు, ఉత్సవ కమిటీ పలువురు ఆర్యవైశ్య నాయకులు, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ఉత్సవ విగ్రహానికి ప్రధాన న్యాయమూర్తి అభిషేకం నిర్వహించారు. అనంతరం గోపూజ విశేష అభిషేక పూజ సామూహిక పూజలతో పాటు మహానీరాజనం వేద పండితులు నిర్వహించి, ఆలయంలో ప్రత్యేకంగా వడి బియ్యం పోశారు. అనంతరం సరస్వతి మాతను పురవీధుల గుండా ఊరేగించారు.

నల్లమల అడవిలో చిరుత పులి మృతి



కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ అటవీ శాఖ పరిధిలోని అమరగిరి గ్రామ సమీపంలో గల చిన్న గండి ప్రాంతంలో 10 సంవత్సరాల వయసుగల చిరుత పులి మృతి చెందిన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. కొల్లాపూర్ అటవీ క్షేత్ర అధికారి చంద్రశేఖర్ కథనం ప్రకారం నల్లమల్ల అడవిలో సంచరిస్తున్న చిరుతపులి గత రెండు రోజుల కిందట అనారోగ్యంతో మృతి చెందినట్లు భావిస్తున్నట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని అచ్చంపేట డీఎఫ్ఓ రోహిత్ గోపిడి, సెక్షన్ అధికారులు బయన్న, ముజీబ్ హోరీ, బీట్ ఆఫీసర్ లక్ష్మయ్య సందర్శించి, చిరుతపులికి పోస్టు మార్టం నిర్వహించి నమూనాలను సేకరించి హైదరాబాద్ ల్యాబ్‌కు పంపినట్లు తెలిపారు.

ప్రతి గర్భిణీ సురక్షిత మాతృత్వాన్ని పొందాలి

- జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ స్వరాజ్యలక్ష్మి



నవతెలంగాణ-కందనూలు

ప్రతి గర్భిణీ సురక్షిత మాతృత్వాన్ని పొందాలని గర్భిణీ ప్రసవించిన తర్వాత తల్లీ, బిడ్డ క్షేమంగా ఉండాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరు అంకితభా వంతో పనిచేయాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కె.వి.స్వరాజ్య లక్ష్మి అన్నారు. బుధవారం ఆశ కార్యకర్తల పర్యవేక్షకుల సమీక్ష సమావేశంలో సూపర్వైజర్లకు, ఆశ నోడల్ పర్సన్స్‌కు సూచించారు. ప్రతి గర్భిణీని 12 వారాల్లోపే నమోదు చేసుకోవాలని, ఒకటవ, రెండవ చెకప్స్ వైద్యాధికారిచే, 3వ, 4వ చెకప్స్ గైనకాలజిస్ట్ డాక్టర్‌తో పరీక్షలు చేయించాలన్నారు. గర్భిణీల పరీక్షల కోసమే 102 సర్వీసెస్‌ను తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆస్పత్రిలో జరిగే విధంగా ప్రసవ ప్రణాళిక సిద్ధం చేయాలని, గర్భిణీల ప్రసవానికి తప్పనిసరిగా ఆశా కార్యకర్తలు వెంట ఉండి ఫాలోఅప్స్ చేసుకోవాలన్నారు. ప్రతి ఆశా కార్యకర్త తను చేసి రోజు వారి దినచర్యలను వారికి కేటాయించిన రిజిస్టర్లలో తప్పనిసరి నమోదు చేయాలన్నారు. పోషణ గల పిల్లలకు ప్రత్యేక పోషకాహారంతో బాలామృతం ప్లస్‌తో పాటుగా విటమిన్ -ఎ, ఐరన్ సిరప్స్, అవసరమైన వారికి యాంటీబయోటిక్స్ కూడా అందజేయాలని ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవికుమార్‌కు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మణ్, మంగమ్మ, నీరంజన్ వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షకులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా వరి కొనుగోలు చేయాలి

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
- జిల్లాలో 251 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు,
- క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణ తరగతులను నిర్వహించండి,

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లాలో రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ప్రణాళికాబద్ధంగా సజావుగా ధాన్యం కొనుగోళ్లు జరగాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో ఖరీఫ్ 2024-25, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల అవగాహన సదస్సులో పంట ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి అదనపు కలెక్టర్ కే.సీతారామారావు, ఆయా శాఖల అధికారుల, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సీఈఓలతో, రైస్ మిల్లర్లతో, ఐకేపీలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నుండి ఈ సీజన్‌లో 2.18 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని, వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. జిల్లాలో 251 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం గ్రేడ్-ఏ రకం వరి ధాన్యం క్వింటాల్‌కు రూ.2320, సాధారణ వరి రకంనకు రూ.2300, సన్నరకం ధాన్యానికి అదనంగా రూ.500 బోనస్ చెల్లించి కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. పంట విక్రయం విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా, పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ఎక్కడైనా అధికారులు, సిబ్బంది తప్పిదాల వల్ల రైతులు ఇబ్బందులు పడినా, బిల్లుల చెల్లింపులలో జాప్యం చేసినా సంబంధిత అధికారులనే బాధ్యులుగా పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే సకాలంలో ట్యాబ్ ఎంట్రీ చేయించి 48గంటల్లో



రైతుల ఖాతాల్లో జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ట్యాగ్ చేసిన మిల్లుకు మాత్రమే ధాన్యం పంపాలన్నారు. వ్యవసాయ అధికారుల వద్ద ఉన్న వరి కోతల వివరాల ఆధారంగా రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రతి కేంద్రంలో తప్పనిసరిగా వేయింగ్ మెషిన్, ఆన్‌లైన్‌లో వివరాల నమోదు కోసం టాబ్‌లు సమకూర్చుకోవాలని సూచించారు. నిర్ణీత నాణ్యతా ప్రమాణాలు ప్రకారం ధాన్యం తీసుకువచ్చేలా రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కలిగించాలన్నారు. పోలీస్, రవాణా అధికారులు ఇతర రాష్ట్రాల నుంచి వరి ధాన్యం జిల్లాలకు రాకుండా పటిష్టమైన నిఘ ఉంచాలని ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. అన్ని శాఖల అధికారులు రైతుల కోసం పని చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్, పీడీ డీఆర్డీఏ చిన్న ఓబులేసు, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి రఘు, డీఎం సివిల్ సప్లై రాజేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, జిల్లా తూనికల కొలతల అధికారి అశోక్ రావు, వ్యవసాయ శాఖ ఏడీఏలు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, డీపీఎం, మండల ఐకేపీ ఏపీఎంలు, జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ సెక్రటరీలు, సీఈఓలు, జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు, రైస్ మిల్లర్లు, హమాలీ కాంట్రాక్టర్లు, ధాన్యం రవాణా కాంట్రాక్టర్లు, జిల్లా సహకార శాఖ సిబ్బంది, మార్కెటింగ్ శాఖ సిబ్బంది, ఐకేపీ శాఖ సిబ్బంది, జిల్లా పౌర సరఫరాల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన కలెక్టర్

కందనూలు : జిల్లా కేంద్రంలోని వినాయకనగర్‌లో గల ఈవీఎం గోడౌన్‌ను కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులులతో కలిసి ఈవీఎం గోడౌన్‌కు వేసిన సీళ్లను పరిశీలించి, సీ.సీ టీ.వీలో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి.ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత విషయంలో అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవికుమార్, ఎలక్షన్ డీటీ రఘు ఉన్నారు.



పొగాతో కలిగే ఆరోగ్య సమస్యలను ప్రజలకు వివరించాలి

- అదనపు కలెక్టర్లు కే.సీతారామారావు, దేవ సహాయం
- ధూమపాన రహిత జిల్లాగా మార్చాలి
- పొగాకు అమ్మితే జరిమానా విధించాలి

నవతెలంగాణ-కందనూలు

పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్లు కె.సీతారామారావు, దేవ సహాయం అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో జాతీయ పొగాకు నియంత్రణపై డిస్ట్రిక్ టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శరీరంపై పొగాకు ప్రభావాలు



తీవ్రంగా ఉంటాయని, జీవితాంతం ధూమపానం చేసే వ్యక్తికి ప్రాణాంతకమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందన్నారు. వాటివల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్, నోరు, ముక్కు, స్వరపేటిక, నాలుక, నాసికా సైనస్, అన్నవాహిక, గొంతు, ప్యాంక్రియాస్, ఎముక మజ్జ(మైలోయిడ్ లుకేమియా), మూత్రపిండం, గర్భాశయం, అండాశయం, మూత్ర నాళం, కాలేయం, మూత్రాశయం, ప్రేగు, కడుపునొప్పి పొగాకు వాడటం వల్ల కలిగే వ్యాధుల గురించి ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించే బాధ్యత వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తీసుకోని వివరించాలన్నారు. ధూమపానం చేసేవారు తమ ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా చుట్టుపక్కల వారి ఆరోగ్యానికి కూడా హాని కలుగుతుందని,క్యాన్సర్, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు వచ్చే అవకాశముందన్నారు. అదేవిధంగా మండల స్థాయిలో కూడా లైన్ డిపార్ట్మెంట్ అందరితో మండల టాస్క్‌ఫోర్స్ మీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రాథమిక పాఠశాలలు, హైస్కూల్లో పొగాకు ఉత్పత్తులు అమ్మకుండా నిఘా పెట్టాలన్నారు. పొగాకు వల్ల కలిగే రోగాల గురించి పోస్టర్స్ తయారు చేసి అతికించాలన్నారు. కళాకారుల ద్వారా అవగాహన విరివిగా చేపట్టాలన్నారు. బస్టాండ్లు, బహిరంగ ప్రదేశాల్లో నిఘా ఉంచాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించి, జరిమానాలు విధించాలని పోలీస్ శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ స్వరాజ్యలక్ష్మి, డీఆర్డీఏ పీడీ చిన్న ఓబులేష్, డీపీఓ రామ్మోహన్‌రావు, విద్యాశాఖ అధికారులు, లెక్చరర్లు, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చేప పిల్లలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

నవతెలంగాణ-అచ్చంపేట



చేపల వృత్తిపై ఆధారపడిన మత్స్యకారులు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న 100శాతం సబ్సిడీ చేప పిల్లలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సూచించారు. మండల పరిధిలోని చంద్రసాగర్ రిజర్వాయర్లు బుధవారం ఎమ్మెల్యే చేప పిల్లలను విడుదల చేశారు. కార్యక్రమంలో ఉమామహేశ్వరం దేవస్థాన కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, గ్రంథాలయాల సంస్థ జిల్లా చైర్మన్ రాజేందర్, నాయకులు సీఎం రెడ్డి, గోపాల్ రెడ్డి, మత్స్యశాఖ, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

ఇచ్చిన హామీలను అమలు చేసి తీరుతాం..!

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ-కల్వకుర్తి



కాంగ్రెస్ పార్టీ ఎన్నికలముందు ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలు చేసి తీరుతుందని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో మాదిరిగా కాకుండా అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలలో ఐదు గ్యారంటీలను ఇప్పటికే పూర్తిస్థాయిలో అమలు చేశామన్నారు. కొంతమంది నాయకులు రాష్ట్ర ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆగ్రహం చేశారు. కల్యాణ లక్ష్మి పథకంతో పాటు వివిధ పథకాలు పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

మున్సిపాలిటీలో జరిగిన అవినీతిపై చర్యలు చేపట్టాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందికొండ గీత

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలో జరిగిన కోటి రూపాయల అవినీతిపై వెంటనే సమగ్ర విచారణ జరిపించి, నిధుల అవకతవకలపై జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందికొండ గీత డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ అవినీతికి అడ్డాగా మారిందన్నారు. ఎవరికి ఇష్టమైన రీతిలో వారు ప్రజల సొమ్మును దోచుకుంటూ అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు. గతంలో డీజిల్ కుంభకోణం కావచ్చు, ఈ మధ్యకాలంలో జరిగిన వేతనాల కుంభకోణం కావచ్చు ఏ కుంభకోణమైన అధికారులు ప్రోత్సలంలేనిది కోటి రూపాయల అవినీతి ఏ విధంగా జరిగిందని ఆమె ప్రశ్నించారు. నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలో 180 మంది సిబ్బంది పనిచేస్తున్న వారికి వేతనాల తరతమ బేధాలు ఉన్నాయని, వారికి వేతనాలు చెల్లించే క్రమంలో తక్కువలు ఎక్కువ చెల్లించి వారి కష్టాన్ని దోచుకుంటున్నారన్నారు. కార్మికుల వేతనాల విషయంలో అందరికీ సమానంగా చెల్లించకుండా ఎవరికి నచ్చిన విధంగా వారు వేతనాలు చెల్లిస్తున్నారని, ఇదెక్కడి పద్ధతన్నారు. మున్సిపాలిటీలో పాలకవర్గం, అదేవిధంగా కమిషనర్ బాధ్యతలు నిర్వహిస్తున్న మరి కోటి రూపాయల సొమ్మును ఏ దొంగలు కాజేశారని ప్రశ్నించారు. కోటి రూపాయల అవినీతి ఎవరి కనుసన్ననలో జరిగిందన్నారు. దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రధానమైన మున్సిపాలిటీలో అవినీతి



పాల్పడుతూ కోట్ల రూపాయలు కాజేస్తున్న అధికారులపై అటు కలెక్టర్ గాని, ఇటు ఎమ్మెల్యే గాని స్పందించకపోవడం సరైన చర్య కాదన్నారు. పర్మిషన్ల పేరుతో లైసెన్సుల పేరుతో వేలకు వేలు వసూలు చేసే మున్సిపల్ అధికారులు మున్సిపాలిటీలో కోటి రూపాయల బాగోతం జరుగుతున్న చూసి చూడనట్టు వ్యవహరించడం అధికారులు ఈ అవినీతికి సపోర్ట్ చేయడమేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది మాసాలు అవుతున్న స్థానిక ఎమ్మెల్యే ఇప్పటివరకు మున్సిపాలిటీపై పూర్తిగా అధ్యయనం చేయకపోవడం వల్ల అధికారులకు అలవాటుగా మారిపోయిందన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ వెంటనే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు, జిల్లా నాయకులు గుంపల్లి అశోక్, పొదిల రామయ్య, ఏ.యాదయ్య, అంతటి కాశన్న, సురేష్, మధు, సత్యనారాయణ, సుభాష్, శివశంకర్ రెడ్డి పాల్గొన్నారు.


ఘనంగా బతుకమ్మ సంబరాలు




నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

పట్టణంలోని కోర్టు ఆవరణలో కోర్టు సిబ్బంది బతుకమ్మ సంబరాలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. సీనియర్ సివిల్ జడ్జి జ్యోతి, జూనియర్ సివిల్ జడ్జి కావ్య ఆధ్వర్యంలో సిబ్బంది బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చి కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన సిబ్బంది బొడ్డెమ్మల చుట్టూ పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి మాట్లాడుతూ తెలుగు ప్రజలకు విజయదశమి పండుగ ఎంతో ప్రాధాన్యతతో కూడినదని విజేతశమి పండుగలు ప్రజలందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ కోర్ట్ సూపర్డెంట్ సత్యం, ఆనందు, రాజేంద్రప్రసాద్, స్వామిగౌడ్, పార్వతమ్మ, పారిజాత, మాధవి, శ్రీలత, అలివేలు, సంధ్యాదేవి, శ్రీలత ఉన్నారు.

కందనూలు : బతుకమ్మ ఉత్సవాలు బుధవారం జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఉత్సవాల్లో పశు సంవర్థక శాఖ జిల్లా అధికారి డాక్టర్ జీవి.రమేష్, కార్యాలయ సిబ్బంది, అధికారులు, మహిళా ఉద్యోగులు రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, దాండియా, బతుకమ్మ ఆట పాటలు పాడారు.



పెద్దకొత్తపల్లి : బతకమ్మ పండుగ సందర్భంగా మండల పరిధిలోని కల్వకోల్, సాతాపూర్, మరికల్, పెద్దకారు పాముల, వెన్నచర్ల, ముష్టిపల్లి, దేవుని తిరుమలాపూర్ మహిళలు బతకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల పరిధిలోని కల్వకోల్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఎస్సీ కమిటీ హాల్ వద్ద కళావతి ఆధ్వర్యంలో మహిళలు రంగురంగుల పూలతో బతకమ్మలను తయారుచేసి బతకమ్మ పాటలతో బతకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో నిర్మల, శిరీష, శివమ్మ, శాంతమ్మ, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.



'50ఏళ్లు పైబడిన వారికి పింఛన్ ఇవ్వాలి'

నవతెలంగాణ-తిమ్మాజిపేట

50ఏళ్లు పైబడిన వారికి పింఛన్ సౌకర్యం కల్పించాలని బజారు లోడింగ్, అన్‌లోడింగ్, కార్మికుల ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని బజారు లోడింగ్, అన్‌లోడింగ్ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరై కార్మికుల సభ్యత్వంలో భాగంగా మాట్లాడుతూ లోడింగ్, అన్‌లోడింగ్ హమాలి కార్మికులకు, పింఛన్ సౌకర్యం కల్పించాలని, కార్పొరేషన్ ద్వారా లోన్లు మంజూరు చేసి హమాలీలకు ప్రభుత్వం ద్వారా గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే హమాలి కార్మికులు కాయకష్టం చేసి వెన్నుబొక్కలు కరుగుతున్నాయి. పోస్ట్ ఆఫీస్ ద్వారా ఇన్సూరెన్స్ చేయించి కార్మికులను ఆదుకోవాలి, హమాలీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో లోడింగ్, అన్‌లోడింగ్ ఏఐటీయూసీ అనుబంధం, అధ్యక్షులు యాదగిరి, దేవదాసు, దేవయ్య, యాదయ్య, రాందాసు ఉన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE
AT: KALWAKURTHY
E P. No. 7 of 2022

BETWEEN:
S.B Hemalatha
..Decree Holder/Plaintiff
AND
A. Balaswamy
...Judgment Debtor/Defendant

SALE OF IMMOVABLE PROPERTY IN PUBLIC AUCTION

As per the orders of the Hon'ble Senior Civil Judge Court at Kalwakurthy, the below mentioned schedule property shall be auctioned for sale by 10-30 A.M. on **23-10-2024** in the open court. The Intending purchasers may attend on the said date before the Hon'ble court and participate in the auction and the highest bidder shall be declared to be the purchaser of the schedule of property mentioned below:-

SCHEDULE OF PROPERTY


Agriculture lands in Sy.No.256 an extent of Ac.0-05 Gts, Sy.No.254 an extent of Ac.0-09 Gts, Sy. No.235/1 an extent of Ac.0-12 Gts, Sy.No.235/2 an extent of Ac.0-13 Gts, Sy.No.207 an extent of Ac.2-06 Gts (Total Ac.3-05 Guntas) situated at Jajala Village, Vangoor Mandal, Nagarkurnool district (Erstwhile Mahabubnagar district) and Bounded by common boundaries:**East:** Land of Srinivas Goud, **West:** Land of Venkataswamy Goud, **North:** Road, **South:** Land of Pulijala Suraiah.

"BY ORDER OF THE COURT
Counsel for Decree Holder/Plaintiff
DHANALA THIRUPATHI & K.SRINIVAS GOUD ADVOCATES,
H.No.1-126, Srinivasanagar,
Jadcherla-509301,
Cell: 9440296189.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-వంగూరు

మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన బొల్లె హుస్సేన్ కొంతకాలంగా అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న అచ్చంపేట అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు క్యామ మల్లయ్య వారి కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో రాజు రెడ్డి, డీలర్ శ్రీను, బండి బాల కృష్ణ, శ్రీను, పాండు, పర్వతాలు, శివ, విష్ణు, అమర్, ఈశ్వర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



పత్రిక ప్రకటన

ఇందు మూలముగా సమస్త ప్రజానికానికి తెలియ జేయునది ఏమనగా నా క్లయింట్ అయిన కమటం క్రిష్ణ తండ్రి కమటం రాములు, నివాసము వనస్థలిపురం హైదరాబాద్ వారు కమటం కిట్టు తండ్రి కమటం పాండు నివాసం పోల్కంపల్లి, వంగూర్ మండలం, నాగర్ కర్నూలు జిల్లా గారు తన వ్యవసాయ పొలం సర్వే నంబర్ 149/2అ1లో విస్తీర్ణం ఎ.2-24 గుంటల భూమి, పోల్కంపల్లి శివారులో ఉన్న ఈ భూమిని నా క్లయింట్ అయిన కమటం క్రిష్ణ కొనుగోలు చేయుటకు నిశ్చయించుకొని కొంత డబ్బు బయానా గా అందజేశాడు. ఈ భూమి కోనుగోలు విషయమై కమటం కిట్టుకు కాకుండా మరెవరికైనా అభ్యంతరం ఉంటే పది రోజులలో మి యొక్క అభ్యంతరం తెలియజేయగలరు. లేని పక్షంలో ఈ భూమిపై మీరు ఎలాంటి క్లైములు పొంద లేరు.

ఇట్లు
దుద్దు ఆంజనేయులు యాదవ్
న్యాయవాది అమనగల్లు
సెల్ నెంబర్ : **9440986850**

మహారాజ శ్రీ గౌరవనీయ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అచ్చంపేట
O.S.NO.181 OF 2023

Between :-
సింతోజు అంతయ్య ...వాది
మరియు
గీత మరియు ఇతరులు
...ప్రతివాదులు

నోటీసు

మా క్లయింట్స్ అయినటువంటి సింతోజు అంతయ్య @ అంతయ్య చారి S/o Late లింగయ్య, R/o. H.No. 2-23, Near మజీద్, ఓల్డ్ బజార్, అచ్చం పేట టౌన్ మరియు మండలం గారు కె. గీత మరియు ఇతరులు పైన తెలిపిన కోర్టులో Suit for Declaration of Title and Issue of Perpetual Injunction in Respect of Suit Plot No.83 (Block No.9) to an Extent 121 Sq.yds in Sy.No.287, and for Declaration and Recovery of Possession of the above said property by Dismantling the Structure raised by the Defendants, Property Situated at Achampet Mandal and Town అను కేసు కోర్టులో వేసినారు. అట్టిపైన తెలిపిన కేసు నందు (D-1) కె.గీత W/o K. కె.నిరంజన్ (D-2) శివకుమార్ S/o కె. నిరంజన్ ఇద్దరి నివాసం రాంనగర్ (తోడేల్ గడ్డ) బల్మూర్ మండలం, (D-3) ఎలిజాల రజిత W/o ఎలిజాల జంగయ్య R/o హైదరాబాద్ గార్లకు తెలుపుట ఏమనగా కోర్టు వారు మీకు అనగా (D-1 to D-3) పేపరు ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయనైనది. కావునా పైన తెలిపిన కేసుకు సంబంధం ఉన్నవారు కానీ, మీ తరుపున న్యాయవాది కానీ కోర్టు ముందు తేది : 18-10-2024 రోజున ఉదయం 10-30 గం॥లకు హాజరు కాగలరు. లేని యెడల కోర్టు వారు ఏకపక్షంగా నిర్ణయిం చును.

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

ఇట్లు
B. GANESH
Advocate
Nagarkurnool
Cell : 9989513765

రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం : ఎస్పీ



నవతెలంగాణ-నారాయణపేట

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని నారాయణపేట జిల్లా పరిధిలో ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎస్పీ యోగేష్ గౌతమ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ ఫ్లాగ్ డే పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాలను స్మరిస్తూ ఈనెల 21న వారోత్సవాలు నిర్వహించ బడుతాయని ఈ పోటీలకు విద్యార్థులతో పాటు, యువత ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ఉత్సహంగ పాల్గొనాలన్నారు. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఇటీవల కాలంలో తీసిన మూడు ఫోటోలు, తక్కువ నిడివి మూడు నిమిషాలు గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 20వ తేదీలోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో సంబంధిత షార్ట్‌ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10 X 8 సైజ్ ఫోటోలను పోలీస్ పీఆర్‌ఓకు అందజేయాలన్నారు. ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సహికులు మూడ నమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు, అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరిత్యాలలో పోలీసుల సేవ, ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను, సైబర్ నేరాలు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, మత్తు పదార్థాల జీవనం వాటి అనర్థాలు పెంపొందించే అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2023 అక్టోబర్ నుంచి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు తీసిన మూడు ఫోటోలు, షార్ట్ ఫిల్మ్ మాత్రమే పంపించాల్సి వుంటుంది. ఈ నెల 20 లోపు నారాయణపేట జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయంలోని పీఆర్‌ఓ సెక్షన్‌లో ఇవ్వాల్సి వుంటుందని, మరిన్ని వివరాల కోసం 9703908101, 8712670380 నెంబర్ ద్వారా పీఆర్‌ఓను సంప్రదించాలన్నారు. సమాజంలో శాంతి భద్రత పరిరక్షణ కోసం శ్రమించి తమ అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న పోటీలకు విధ్యార్థులతో పాటు, ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పేట మెడికల్ కళాశాలను పరిశీలించిన ఇంజినీర్ల బృందం



నవతెలంగాణ-నారాయణపేట

రాష్ట్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి ఆదేశాల మేరకు.. టీజీ ఎంఐడీసీ ఇంజినీర్ల బృందం నారాయణపేట మండలంలోని అప్పక్‌పల్లి గ్రామ సమీపాన నిర్మించి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న మెడికల్ కళాశాలను బుధవారం పరిశీలించారు. జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంకిషన్‌తో కలిసి టీజీ ఎంఐడీసీ చీఫ్ ఇంజినీర్ దేవేందర్ కుమార్, ఎస్.ఈ. సురేందర్ రెడ్డి, ఈఈ జైపాల్ రెడ్డి లు కళాశాల భవన సముదాయాన్ని పరిశీలించారు.కళాశాలలో వివిధ విభాగాల ఏర్పాటు, అవసరమైన పరికరాలు, కల్పించాల్సిన వసతులపై చర్చించారు. అదే ఆవరణలో నర్సింగ్ కళా శాల నిర్మాణం విషయాన్ని చీఫ్ ఇంజినీర్ దేవేందర్ కుమార్ ప్రస్తావించారు. త్వరలోనే చిన్నపిల్లలు, తల్లులకు కళాశాల కింది అంతస్తులో సేవలు అందించే అంశం చర్చకు వచ్చింది. అందులో భాగంగానే కళాశాల భవనంలోని కింది అంతస్తులోని గదులను చీఫ్ ఇంజనీర్ పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపాల్ కళాశాలకు రోడ్డు, ప్రహరీ, మార్చురీ నిర్మాణం గురించి చీఫ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన త్వరలోనే అన్నీ ఒక్కొక్కటిగా నిర్మాణాలు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లికార్జున్, టీజీ ఎంఐడిసి డీ ఈఈ కృష్ణమూర్తి, ఏ.ఈ. సాయి మురారి తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..



నవతెలంగాణ-నర్వ

నారాయణపేట జిల్లా నర్వ మండలం రాయికోడ్ గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు బుధవారం వైభవంగా జరిగాయి. ఉదయం నుంచే బతుకమ్మ పేర్చడంలో నిమగ్నమైన మహిళలు విభిన్న రూపాల్లో అందమైన బతుకమ్మలను పేర్చి వీధుల్లోకి తీసుకువచ్చి బతుకమ్మ ఆడి మురిసి పోయారు. ఆలయాల ప్రాంగణాల్లో, వీధులు, కూడళ్ల వద్ద మహిళల బతుకమ్మ ఆటలతో సందడి నెలకొంది. నూతన వస్త్రాలు, నగలు ధరించి ఒక్కచోటగా చేరి పాటలు పాడుతూ వీడ్కోలు పలికారు. వివిధ ఆకృతుల్లో తయారు చేసిన బతుకమ్మలు మహిళల కళాభిరుచిని చాటిచెప్పాయి. 9 రోజుల ఈ వేడుకలో తంగేడు, జిల్లేడు, గునుగు, బంతి, చేమంతి ఇలా ఎన్నెన్నో కుసుమాలు ఈ పండుగ కోసమే పూశాయా అనిపిస్తాయి. బతుకమ్మ పండుగను ఆధ్యాత్మిక సాధకులు సామూహిక 'శక్తి ఉపాసన'గా, ఆత్మచైతన్యానికి మేల్కొలుపుగా భావిస్తారు. బతికించే అమ్మ' అనే ఆరాధనా భావంతో అమ్మవారికి నీరాజనాలు అర్పించటం బతుకమ్మ పండుగలో అంతరార్థం. ఆరోగ్యకర జీవనం, ఆధ్యాత్మిక ఉన్నతి కోసం అమ్మను వేడుకోవటం ఆనవాయితీ.

ఎల్ఆర్ఎస్ చెల్లించిన వ్యక్తులు పునరుద్ధరించుకోవాలి

- పంచాయతీ సెక్రెటరీ శ్యాంసుందర్ రెడ్డి



నవతెలంగాణ - మరికల్

ఎల్ఆర్ఎస్ చెల్లించిన వ్యక్తులు పునరుద్ధరించుకోవాలని పంచాయతీ సెక్రెటరీ శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ వెయ్యి రూపాయలు 2020 సంవత్సరంలో ఎల్ఆర్ఎస్ కట్టినటువంటి యజమానులు, ఫ్లాట్ కొనుగోలు చేసిన మరికల్లో రియల్ ఎస్టేట్ చేసిన వ్యాపా రస్తులు, వివిధ గ్రామలో నివసిస్తున్న ప్రజలు మరికల్ ప్లాటుకోన్నటువంటి ప్లాట్ యజమానులు, ప్రజా ప్రతినిధులు, వ్యాపారస్తులు రైతులు, సహకరించాలని కోరారు. ప్లాట్ కొనుగోలు చేసిన యజమాలు ఇవ్వాల్సిన డాక్యుమెంట్లు, ప్లాట్లు కొనుగోలు చేసిన డాక్యుమెంట్ జిరాక్స్ కాపీ, ఆన్‌లైన్ వెయ్యి రూపాయలు కట్టిన ఎల్ఆర్ఎస్ కాపీ, వెంచర్ యొక్క నక్ష కాపీ, జతపరిచి ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శి ఎల్ఆర్ఎస్ కట్టినటువంటి యజమానులను కోరారు. మరికల్ మండల కేంద్రంలో మొత్తం 3,873 ఎల్ఆర్ఎస్ పెండింగ్‌లో ఉన్నాయని, వీటిలో నేటి వరకు 550 ఎల్ఆర్ఎస్ ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయడం జరిగిందని పంచాయతీ సెక్రెటరీ తెలిపారు.

క్రీడల్లో ఉన్నత స్థానాలకు ఎదగాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ - ఊట్కూర్

క్రీడాలలోఉన్నత స్థానాలకు ఎదగాలని మక్తల్ నియోజవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు. జార్ఖండ్‌లో జరిగిన 34వ జాతీయ స్థాయిలో తెలంగాణ తరపున ఖోఖో పోటీల్లో పాల్గొని రజిత పథకం సాధించిన మండల పరిధిలోని ఓ బ్లాపూర్ గ్రామానికి చెందిన బీ.రాఘవేంద్రను బుధవారం ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓబ్లాపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, భీమకవి, శివశంకర్, వెంకటేశ్వర్ రెడ్డి, అంజిత్ కుమార్, వెంకటప్ప, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రులను కలిసిన నర్వ మండల కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ - నర్వ

బుధవారం హైదరాబాదులోని గాంధీభవన్ లో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డిని నర్వ మండల కాంగ్రెస్ నాయకులు కలిశారు.ఈ సందర్భంగా మండలంలోని కాంగ్రెస్ అంతర్గత, మండల సమస్యలపై కలవడంతో పాటు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కుల గణ ప్రతిపాదికన రిజర్వేషన్లు కల్పించాలని వినతిపత్రం అందజేసినట్లు ఉండేకోడ్ గ్రామ మాజీ ఎంపీటీసీ నీరజ్ తెలిపారు. మంత్రి, చైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ పార్టీ పరంగా ఏ ఒక్క కార్యకర్తకు నష్టం జరగకూడదని, ఎవరు అధైర్య పడవద్దని సూచించారన్నారు. గ్రామస్థాయిలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, సమస్యలను కచ్చితంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. మంత్రులను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నర్వ టౌన్ ప్రెసిడెంట్ వావిల వెంకటేశ్వర్ రెడ్డి, మండల బీసీ సెల్ ప్రెసిడెంట్ శ్రీనివాసచారి, నర్వ సతీష్ గౌడ్, జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ లక్ష్మణ్ గౌడ్, ఉందెకోడ్ ఏసు, యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్ గౌడ్, కురుమూర్తి, రామలింగం, వంశీ, తుంగ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి
- 135 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-నర్వ

ఆడబిడ్డల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీలో ఆయన పాల్గొని ఆయా గ్రామాల కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆడబిడ్డల ముఖాలలో సంతోషాన్ని చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి పేదింటి ఆడబిడ్డ పెళ్లికి కానుకగా రూపాయలు ఒక లక్ష ఒక వంద పదహారు రూపాయలను ప్రభుత్వం



అందించడం జరుగుతుందని, ప్రతితల్లి ఈ యొక్క డబ్బులను వృధా చేసుకోకుండా తమ అవసరానికి మాత్రమే వాడుకోవాలన్నారు. మండలంలోని 19 గ్రామాలకు సంబంధించిన 135 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇక్కడ చెక్కులను పంపిణీ చేయడం ఇది మూడవసారి అన్నారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత కరెంటు, ఐదు వందలకే గ్యాస్ సిలిండర్, పథకాలను అమలుపర్చి అందించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధికి వెనుకడుగు వేయదని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేవిధంగా కృషి చేస్తుందన్నారు. అలాగే నర్వ మండలంలోని ఆయా గ్రామాలలో రైతులకు రుణమాఫీ అయినటువంటి వారి జాబితాను ఆ గ్రామంలోని గ్రామపంచాయతీ వద్ద అతికించాలని ఏవో గణేష్ రెడ్డిని ఆదేశించారు. గ్రామాల్లో లక్ష, రెండు లక్షలు, ఆపైన రుణాలు ఉన్నటువంటి రైతుల వివరాలను వ్యవసాయ అధికారులు గుర్తించి అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రుణమాఫీ కానీ రైతులు అధికారుల వద్దకు వస్తే వారికి ఇబ్బందులు కలిగించకుండా పనులను చేసి పంపించాలని ఆదేశించారు. రెండు లక్షల పైన రుణం ఉన్నటువంటి వారు రెండు లక్షలపై ఉన్న మిగతా డబ్బులను కడితే రెండు లక్షలు లోపు రుణమాఫీ అవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు జరిగే విధంగా తీసుకువచ్చిన రుణమాఫీ పథకాన్ని గురించి రైతులకు వివరించి అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఎవరు కూడా అధైర్య పడవద్దని ప్రతి ఒక్కరికి రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. గ్రామాల్లో ఏఈవోలు రైతులకు అందుబాటులో ఉండి రుణమాఫీ వివరాలు, పంటలు, సాగుచేసిన విస్తీర్ణం ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఆ రికార్డును అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గ్రామంలో ఎన్ని ఎకరాల సాగు భూమి ఉంది, ఎంతమంది రైతులు ఉన్నారు. ఏ రైతు ఏ పంటలను ఎంత విస్తీర్ణంలో సాగు చేశారు. ఎంత దిగుబడి వస్తుందనే రికార్డులను ఎప్పుడు అడిగిన ప్రతి ఏఈఓ చూయించే విధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు చెన్నయ్య, సాగర్, ముఖ్య నాయకులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మణ్ గౌడ్, జగన్మోహన్ రెడ్డి, వివేకవర్ధన్ రెడ్డి, శరణప్ప, శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ మల్లారెడ్డి, శ్రీనివాస్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులు, నాయకులు పాల్గొన్నారు.

మాన్యశ్రీ కాన్షీరామ్‌కు ఘన నివాళి





నవతెలంగాణ-మక్తల్

డాక్టర్ బీఆర్.అంబేద్కర్ నిజమైన వారసుడు, బహుజన రాజకీయ సిద్ధాంత కర్త మాన్యశ్రీ కాన్షీరాం 18వ వర్ధంతి సందర్భంగా బుధవారం మక్తల్‌లో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా నాయకులు అడ్వకేట్ దశరథ్ కుమార్ మాట్లాడుతూ ఒక ఓటు-ఒక నోటు' అనే నినాదంతో ప్రజల దగ్గరకు వెళ్లి వారిచ్చే డబ్బుతోనే ప్రచారం చేశాడు. కులాన్ని నిర్మూలిద్దాం-బహుజన సమాజాన్ని" నిర్మిద్దామంటూ దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టాడు. నువ్వు 85శాతం ఉండగా 15శాతం మీద ఎందుకు ఆధారపడతావు నడువు పార్లమెంటుకు, అసెంబ్లీకి నడువు. నీ కాళ్లమీద నీవే నడువు అంటూ బహుజనులను వివరించి భారతదేశంలో తొలి దళిత మహిళ ముఖ్యమంత్రిగా కుమారి మాయావతిని చేసిన ఘనత కాన్సిరాంది. రాజకీయ పునర్నిర్మాణం లేకుండా ఎటువంటి సాంస్కృతిక పునర్నిర్మాణం సాధ్యంకాదన్న డా బీఆర్ అంబేత్కర్ సూత్రీకరణను మనస్ఫూర్తిగా విశ్వసించి ఆ ఆశయ సాధనకోసం జీవితకాలం వెచ్చించినవాడు కాన్షిరామ్. రాజకీయాధికారమనే "మాస్టర్ కీ" సకల సమస్యలకు పరిష్కారమని భావించిన అంబేద్కర్ కలల సౌధం నిర్మించాలనుకున్నాడు కాన్షిరామ్. లక్ష్య సాధనలో సైంటిస్ట్ , సోషల్ సైంటిస్ట్‌గా మారిపోయాడుఅలాగే మక్తల్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పృథ్వీ రాజ్ మాట్లాడుతూ రక్తపు బొట్టు నేలరాలకుండానే భారతదేశంలో బ్యాలెట్ పద్ధతిలో రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించాడు.ఈ దేశానికీ కాబోయే పాలకులం, నోట్ల రాజ్యాన్ని చెరిపి ఓట్ల రాజ్యం స్థాపించడం మనకర్తవ్యం అనే స్పృహను కల్పించాడు. ఆత్మగౌరవం, సమానత్వం, కుల రహిత సమాజం కొరకు పోరాటం నడిపాడు. ఒక్కడిగా మొదలై, 25 మందితో మొదటి సమావేశంతో కదిలి లక్నోలో 25 లక్షల మంది ప్రజలతో బహుజన మహా సభలు నడిపించాడు. రెండు పాదాలు-రెండు చక్రాల(కాళ్లు, సైకిల్)తో భారతదేశమంతటా పర్యటించి, సామాజిక చైతన్య ఉద్యమం నడిపించిన ఘనత మానేవారు కన్సీరామ్‌దన్నారు. కార్యక్రమానికి జిల్లా నాయకులు డేవిడ్ మహారాజ్, ఈశ్వర్, కర్ని బాలరాజ్, డా.రామకృష్ణ ఆర్ఎంపీ, మక్తల్, నర్వ మండల నాయకులు గువ్వల శివరాజ్, అరుణ్, అంజి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ 18వ వర్ధంతి సందర్భంగా నాయకులు కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో చిన్నంబావి మండల అధ్యక్షుడు బొల్లి కురుమయ్య మాట్లాడుతూ భారతదేశంలో "ఓటు హమారా రాజ్ తుమారా" అనే ప్రశ్నల పిరంగుల్ని అగ్రవర్ణ వ్యవస్థ గుండెల్లో పెట్టి పేల్చిన ఘనుడు కాన్సిరాం వేల ఏళ్ల నుండి అణిచివేతకు గురి అయిన 90శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలని రాజ్య సింహాసనంపై కూర్చోబెట్టాలన్న ప్రజాస్వామ్య యోధుడు కాన్సీరాం అలాంటి అత్యుత్తమ గొప్ప పార్లమెంటురియన్ కాన్సీరాం ఆయన పంజాబ్ రాష్ట్రం రొపాల్ జిల్లాలో మారుమూల గ్రామం కావాసూర్‌లో జన్మించారు. పూలే సాహూ నారాయణ గురు పెరియర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కన్న కలలను సహకారం చేయాలని నిర్ణయించుకొని ఉద్యోగులను కార్మికులను చైతన్యం చేసి తద్వారా బీఎస్పీ పార్టీ ని స్థాపించి భారతదేశంలో ఆధిపత్య రాజకీయాలకు అడ్డుకట్ట వేసి అణగారిన కులాలలో రాజకీయ చైతన్యాన్ని నింపిన బలమైన రాజకీయ ఉద్యమాన్ని రగిలించిన గొప్ప వ్యక్తి కాన్సిరాం అన్నారు. బీసీల సమస్యను భారతదేశ సమస్య అని గుర్తించి మన మహాపురుషుల ఆశయాల బాటలో బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు బహుజన సమాజ్ పార్టీ బి ఎస్ పి ని పెట్టి మనువాద రాజకీయ పార్టీలకు చెక్కుపెట్టిన రాజకీయ గౌతమ బుద్ధుడు కాన్సిరాం అన్నారు. కాబట్టి ఎస్సీ ఎస్టీ బీసీ మత మైనారిటీ అగ్రకులాల్లో పేదలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలంటే బీఎస్పీ అధినేత్రి మాయావతిని కేంద్రంలో అధికారంలోకి తీసుకురావడమే శరణ్యమన్నారు. బహుజనుల అభ్యున్నతికి కాన్సిరాం చేసిన కృషి ఎనలేనిది అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క బహుజనుడు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు అంజి, బాలకృష్ణ ,కర్ణాకర్, విష్ణు ,లక్ష్మణ్, ప్రశాంత్, దానయ్య, కదిరేపాడు మధు, నాగ శేషు, శ్యామ్, కార్తీక్ ,లక్ష్మణ్, పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులకు భూమిపూజ



నవతెలంగాణ-ఊట్కూర్

మక్తల్, నారాయణపేట ప్రధాన రహదారిపై ఉన్న తిప్రస్‌పల్లి గ్రామ శివారు నుంచి మక్తల్ వరకు బీటీ రోడ్డు(రహదారి) కు మరమ్మతులు పనుల నిమిత్తం బుధవారం కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో తిప్రస్‌పల్లి గ్రామ శివారులో రోడ్డు మరమ్మతులకు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు యఘ్నేశ్వర్ రెడ్డి , ఊట్కూర్ గ్రామ మాజీ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి, ఎంపీడీవో ధనంజయ గౌడ్ , కాంగ్రెస్ నాయకులు లింగం, కోక్కు శంకర్ , మల్లేపల్లి అశోక్ , జలాల్ , ఎల్కోటి జనార్ధన్ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షునికి సన్మానం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలో బుధవారం బేడ బుడగ జంగం పోరాట సమితి సమావేశం నిర్వహించారు. బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గడ్డం మల్లికార్జున్ ఆధ్వర్యంలో మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా గడ్డం సుభాష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకొన్న బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శి, కార్యవర్గ సభ్యులను గ్రామ మాజీ సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తగిలి కృష్ణయ్యలు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కస్ రెడ్డి అశోక్ రెడ్డి, ఆదేర్ల నారాయణరెడ్డి,రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నీడుగొండ కృష్ణయ్య , జిల్లా నాయకులు గడ్డం నరహరి గారు, మండల కోశాధికారి గడ్డం కుమార్, మండల నాయకులు గడ్డం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ గ్యాస్ ప్రొసిడింగ్‌ల పంపిణీ



నవతెలంగాణ-మక్తల్

మక్తల్ మండలం బొండలకుంట గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ప్రోసిడింగ్ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుత ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంరూ. 500కే వంట గ్యాస్ అందిస్తున్నామని, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి తీరుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

జనాభా ప్రతిపాధికన రిజర్వేషన్లు కల్పించాలి

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దయ్య యాదవ్



నవతెలంగాణ -కందనూలు

జనాభా ప్రతిపాధికన రిజర్వేషన్లు కల్పించి బీసీ, ఎస్సీ, ఎస్టీ యువతకు న్యాయం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దయ్య యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆరు శాతం లేని అగ్రవర్ణ పేదలకు ఏడబ్ల్యూఎస్ పేరుతో 10 శాతం విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించి 60 శాతం ఉన్న బీసీలతోపాటు ఎస్సీ, ఎస్టీలకు కూడా బహుజన నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. ఈ డబ్ల్యూ రిజర్వేషన్ ఇతర రాష్ట్రాల్లో అమలు చేయలేదని ఇక్కడ రెడ్డి నాయకులు ఉండబట్టే తొందరగా అమలు చేశారని విమర్శించారు. రాజకీయ రంగంలో ఒకవైపు మోసం చేస్తూ విద్య ఉద్యోగాలలో కూడా బీసీ ఎస్సీ ఎస్టీ నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వం పున రాలోచించాలని అఖిలపక్ష కమిటీ వేసి అందరి అభిప్రాయాలు సేకరిం చాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న విధానాలను బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యా ర్థులు, నిరుద్యోగులు గమనిస్తున్నారని వీరికి తగిన న్యాయం చేయకపోతే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోజాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మ డి పాలమూరు జిల్లా అధ్యక్షుడు కాళ్ల నిరంజన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్, బీసీ యువసేన అధ్యక్షుడు నేష లక్ష్మయ్య, బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు దన్నోజ్ అరవింద చారి, నాయకులు కడారి వీరయ్య యాదవ్, కొత్ర శ్రీనివాసులు, నవీన్, మధు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయి



- సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్

నవతెలంగాణ -వెల్దండ

క్రీడల్లో పాల్గొనడం వల్ల స్నేహ సంబంధాలు పెంపొందుతాయని సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ అన్నారు. బుధవారం వెల్దండ మండలంలోని కుప్పగండ్ల గ్రామంలో కుప్పగండ్ల ప్రీమియర్ లీగ్ సీజన్ 5 క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారన్నారు. క్రీడల వల్ల శరీర దారుఢ్యం పెరుగడంతో పాటు మానసికోల్లాసం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడా పోటీల నిర్వాహకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్న ఏ.మనోజ్ కుమార్

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని చేన్నపురావుపల్లి గ్రామానికి చెందిన షెడ్యూల్ కులానికి చెందిన ఏ.మనోజ్ కుమార్ 2024 సంవత్సరం డీఎస్సీలో సోషల్ సబ్జెక్టులో మూడవ ర్యాంకు సాధించిన సందర్భంగా బుధవారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ఉపాధ్యాయ నియామక పత్రాన్ని అందుకున్నాడని డీఈవో గోవిందరాజులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో వివిధ కేటగిరీల యందు ఎంపికైన 210 మంది ఉపాధ్యాయ అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేయడం జరిగిందని డిఇఓ గోవిందరాజులు తెలిపారు.

నవతెలంగాణ 5
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ - గద్వాల
గురువారం | అక్టోబర్ 10, 2024 | www.navatelangana.com

వైభవంగా బతుకమ్మ పండుగను నిర్వహించాలి

• అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



నవతెలంగాణ- జోగులాంబ గద్వాల

జిల్లాలో బతుకమ్మ పండుగను అత్యంత వైభవంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ)లక్ష్మీ నారాయణ సంబంధిత అధికారులకు ఆదేశించారు. బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో బతుకమ్మ పండుగ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బతుకమ్మ పండుగను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బతుకమ్మ పండుగను గద్వాల్ తేరుమైదాన్ లో రేపు సాయంత్రం నిర్వహించనట్లు తెలిపారు. జిల్లా అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలిపారు. మహిళా అధికారులు కలెక్టర్ కార్యాలయం నుండి ప్రారంభమవుతూ, బతుకమ్మను తేరుమైదాన్ వరకు ఆటపాటలతో తీసుకురావడం జరుగుతుందని అన్నారు. పండుగ నిర్వహణ స్థలంలో అవసరమైన పారిశుద్ధ్య పనులను చేపట్టి లైటింగ్, త్రాగునీరు, సౌండ్ సిస్టమ్ వంటి ఏర్పాట్లు చేయాలనీ మున్సిపల్ శాఖ అధికారులకు ఆదేశించారు. బతుకమ్మ నిమజ్జన పాయింట్ అయిన లింగంబాయ్ వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. బతుకమ్మలు తీర్చడం కోసం పువ్వులను సమకూర్చాలని ఉద్యానవన శాఖ అధికారులకు ఆదేశించారు. బతుకమ్మను అందంగా తయారు చేసి, అత్యుత్తమంగా ప్రదర్శించిన వారికి బహుమతులను అందజేయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో ఆట పాటలు, డప్పు వంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా పౌర సంబంధాల అధికారికి ఆదేశించారు. బతుకమ్మ పండుగ మహిళలకు ఒక ప్రత్యేక ఉత్సవం కావడంతో అన్ని శాఖల మహిళా సిబ్బంది, ఆశా వర్కర్లు, ఆంగన్‌వాడి సిబ్బంది అందరూ ఈ ఉత్సవంలో భాగస్వాములు కావాలని అన్నారు. జిల్లా ప్రజలందరూ బతుకమ్మ పండుగలో భాగస్వాములు కావాలని, ఈ వేడుకను విజయవంతం చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్డీఓ రామచందర్, జెడ్పీ సీఈఓ కాంతమ్మ, ఎవో వీరభద్రప్ప, ఉద్యానవన శాఖ అధికారి అక్బర్ భాష, తహసీల్దార్ మల్లికార్జున్, జిల్లా అధికారులు, మున్సిపల్, మెప్మా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

పని భద్రత కల్పించాలని వినతి



నవతెలంగాణ - గట్టు

గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టీ యూ (అనుబంధం) ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ఎంపీఓ రవి కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచెడు కార్తీక్ మాట్లాడుతూ.. గట్టు మండల కేంద్రంలోని వివిధ గ్రామపంచాయతీలలో 5 నెలల నుంచి 6 నెలల లేక కార్మికులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారుజీవో నెంబర్ 60 ప్రకారం గ్రామ పంచాయతీ వర్కర్లకు ప్రతినెల 5వ తారీఖు లోపు వేతనాలు చెల్లించాలని, పెండింగ్లో ఉన్న ఐదు ఆరు నెలల జీతాలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీ వర్కర్స్ ఎన్నో ఏళ్ల తరబడి ఎండనక వాననక ఊరిని పరిశుభ్రంగా ఉంచుతూ జీతాలు ఇచ్చిన ఇవ్వకపోయినా పస్తులు ఉంటూ ఊరి బాగోగుల కొరకై పాటుపడుతున్న కార్మికుల జీతాలు నెల నెల ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. గట్టు మండలంలో ఉన్న గ్రామపంచాయతీ వర్కర్లకు వెంటనే జీతాలు చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హరీష్ కుమార్ గ్రామపంచాయతీ వర్కర్స్ నర్సింలు, యెంకన్న,ఎలప్ప,కరెప్ప,తిమ్మప్ప, మల్లన, హేఫోనూ, కొట్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినీ ప్రవళికను సన్మానించిన.. కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ - మల్దకల్

మాజీ ఎంపీపీ సవారమ్మ - గోవింద్ మనవరాలు ఆర్.ప్రవళిక ఎంబీబీఎస్ సిద్దిపేట మెడికల్ కాలేజ్ లో సీటు సాధించిన సందర్భంగా జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పా ర్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరితమ్మ ఆదేశాల మేరకు.. కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు అమరావాయి కృష్ణారెడ్డి, అల్వాల రాజశేఖరరెడ్డి, మల్లేందొడ్డి మద్దిలేటి, టీపీసీసీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి, లక్ష్మీనారాయణ, తిమ్మప్ప, లక్ష్మణ్, కిష్టన్నలు విద్యార్థినీ సన్మానించి, అభినందించారు.

ఆర్యవైశ్య ఆవోపా.. నూతన అధ్యక్షుడిగా నరహరి వెంకటేష్



నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో నూతన ఆవోపా సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జోగులాంబ గద్వాల జిల్లా ఆవోపా అధ్యక్షుడు మరిడి శ్రీకాంత్ విచ్చేసి

మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు అవోపా నూతన కార్యవర్గానికి ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన ఆవోపా మండల అధ్యక్షుడిగా నరహరి వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా జి రామకృష్ణ ట్రెజరర్‌గా ఎస్ నరసింహయ్య ఎన్నిక చేసి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మల్దకల్ మండల ఆర్యవైశ్య మండల అధ్యక్షులు ఇల్లూరి నాగరాజ్ పట్టణ అధ్యక్షులు బాదాం శ్రీనివాసులు స్టేట్ కౌన్సిల్ మెంబర్ మనసాని నాగరాజు , యువజన సంఘం అధ్యక్షులు నరహరి, ప్రవీణ్ కుమార్, మహిళా అధ్యక్షులు ఇల్లూరి పద్మజ , అశోక్ , ఆర్యవైశ్య సంఘ నాయకులు ఇల్లూరు గంగాధర్ , ఎల్కూరు సత్యమయ్య, బిజ్జారం కృష్ణయ్య, నరహరి , సూరిబాబు తదితరులు పాలొన్నారు.

హైదరాబాద్ తరలిన ఉపాధ్యాయ అభ్యర్థులు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామకపత్రాలుఅందజేస్తున్నట్లు కలెక్టర్ బీ.ఎం సంతోష తెలిపారు. బుధవారం ఐ.డీ.ఓ.సీ ఆవరణలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బస్సులను కలెక్టర్ జెండా ఊపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ డీ ఎస్సీ ద్వారా ఎంపికైన 172 ఉపాధ్యాయ అభ్యర్థులలో 141 మంది అభ్యర్థులు బుధవారం హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో జరిగే నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి హాజరవుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అంద జేస్తారని తెలిపారు. జిల్లా ఐ.డీ.ఓ.సీ నుంచి ఉదయం నాలుగు ప్రత్యేక బస్సు ల్లో అందరినీ హైదరాబాద్ కి తీసుకెళ్లినట్టు తెలిపారు. ప్రయాణ సమయంలో అభ్యర్థులకు భోజనం,తాగునీటి వంటి అన్ని సౌకర్యాలు అందు బాటు లో ఉండేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో అద నపు కలెక్టర్ నరసింగ రావు , ఈ.డీ ఎస్.సీ రమేష్ బాబు, ఎం.ఈ.ఓలు సురేష్, హంపయ్య, శాంతి రాజ్, రామకృష్ణ ,నరేష్ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జిల్లాలో ఆకస్మిక తనిఖీలు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం జోగుళాంబ జోన్ డీ.ఐ.జీ ఎల్.ఎస్.చౌహాన్ కోదండపూర్ లోని ఆలంపూర్ సర్కిల్ కార్యాలయం, ఇటిక్యాల పోలీస్ స్టేషన్, డీఎస్పీ కార్యాలయం, జిల్లా పోలీస్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ టీ శ్రీనివాస రావు ఐపీఎస్‌తో కలిసి సందర్శించి ఆయా స్టేషన్‌ల రికార్డ్స్ ను, పరిసరాలను, పోలీస్ స్టేషన్ లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను, జిల్లా పోలీస్ కార్యాల యం లో ఆయా సెక్షన్ అధికారుల రికార్డ్స్ ను తనిఖీ చేశారు. అందులో భాగంగా ముందుగా కోదండపూర్ లోని ఆలంపూర్ సర్కిల్ కార్యాలయాన్ని పరిశీలించారు. సర్కిల్ కార్యాలయానికి సంబంధించిన సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్ , క్రైం డైజెస్టర్ రికార్డు , ప్రభుత్వ ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్ లను పరిశీలించారు.సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్‌లలో డయల్ 100 కాల్ రాగానే వెంటనే ఆయా పో లీస్ స్టేషన్‌ల సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించేటట్లు చూడాలని, అలాగే బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం గస్తీ నిర్వహి ంచేటట్లు ఆయా ఎస్సైల ద్వారా చర్యలు చేపట్టాలని ఆలంపూర్ సీ. ఐ రవి బా బుకు సూచించారు. తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేయాలని, సి బ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలనీ సూ చించారు. ఇటిక్యాల పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, రిసె ప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్ హెచ్ వో, మెన్ రెస్ట్ రూమ్ , లాక్ అప్ రూమ్ ను తది తర ప్రదేశాలను పరిశీ లించారు. స్టేషన్ లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ,సెంట్రీ రిలీఫ్ బుక్, డ్యూ టీ రోస్టర్, విలేజ్ రోస్టర్, ప్రాసెస్ రిజిస్టర్, బీట్ డ్యూటీ బుక్స్, సస్పెక్ట్ చెక్ రిజిస్టర్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్, ఫైనల్ రిపోర్ట్స్ తదితర రికార్డ్స్‌ను తనిఖీ చేశారు. స్టేషన్ అవరణలో జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు తో కలిసి మొక్కలను నాటి వాటిని సంరక్షించి పచ్చదనాన్ని పెం పొందించాలని సిబ్బందికి సూచించారు . గద్వాల్ లో డీఎస్పీ కార్యాలయాన్ని సందర్శించి డీఎస్పీ కార్యాలయ రికార్డ్స్ అయిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు వివరాలు, తదితర అంశాలను డీఎస్పీ సత్యనారాయణ ని అడిగి తెలుసుకున్నారు. కార్యాలయం లో నిర్వహించే క్రైమ్ రిజిస్టర్, గ్రేవ్ కేస్ రిజిస్టర్ ,ఓ. ఈ రిజిస్టర్, మైనర్ పి. ఆర్ రిజిస్టర్, ఇన్స్పెక్షన్స్, విసిట్స్ రిజిస్టర్,ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ రిజిస్టర్, టప్పల్ డెలివరీ రిజిస్టర్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిట్స్ రిజిస్టర్, తదితర రిజిస్టర్ లను పరిశీలించారు. అలాగే షీ టీం పర్ఫామెన్స్ రిజిస్టర్ లను పరిశీలించి రికార్డుల మెంటేనేన్స్ నిర్వహణ ను పరిశీలించారు.అన్ని పోలీస్ పోలీస్ స్టేషన్లు, సిర్కిల్ కార్యాలయంలో 5ఎస్ అమలు తీ రును, ఫంక్షనల్ వర్టికల్ నిర్వహణను పర్యవేక్షించాలని అన్నారు. ఆయా పోలీస్ స్టేషన్ లలో నమోదైన కేసుల పై తరచు ఎస్సై లు, సీ ఐ లతో రివ్యూ సమావేశాలు నిర్వహించి పర్యవేక్షించాలని అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేసేందుకు పోలీస్ అధికారులకు ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇవ్వాలని డీఎస్పీకి సూచించారు. జిల్లా లో తర చుగా పోలీస్ స్టేషన్ లను, సర్కిల్ కార్యాలయాలను విసిట్ చేసి పర్యవేక్షించాలని అన్నారు. అలగే గద్వాల్ సర్కిల్ కార్యా లయ రికార్డ్స్, గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్, ఐజ పోలీస్ స్టేషన్ రికార్డ్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయల సిబ్బంది, పోలీస్ స్టేషన్ ల సిబ్బందితో డీఐజీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ నందు 5ఎస్‌ను ఎవరి పరిధిలో వారు నిత్యం అమలు అయ్యేటట్లు చూసుకోవాలని, స్టాఫ్ కు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. మహిళ అధికారులకు రెస్ట్ రూమ్ సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు. ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహి స్తున్నాయని, రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్క డెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూ సుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరి ంచాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం గస్తీ నిర్వహించాలని , రౌడీ షీటర్స్, సస్పెక్ట్స్ పాత నేరస్థుల పై నిఘా పెట్టాలని, బ్లూ కోల్ట్స్ సిబ్బందికి అధికారులకు సూచించారు. గంజాయి ,గుట్కా గుడుంబా సరఫరా పై, గ్యాంబ్లింగ్ పై నిఘా ఉంచాలని అన్నారు.జజుచీూ అప్లికేషన్ పై అందరూ అవగాహన కలిగి ఉండాలని, కమ్యూ నిటీ పోలిసింగ్, ఫ్రెండ్లీ పోలిసింగ్ విధానన్ని అమలు పరచాలని ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, సిబ్బంది అందరూ బాధ్యత యుతంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.

జిల్లా పోలీస్ కార్యాలయ తనిఖీ ..

జిల్లా పోలీస్ కార్యాలయ తనిఖీకి వచ్చిన డీ. ఐ. జీ గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయ పరిసరాలను పరిశీలించారు. జిల్లా పోలీస్ కార్యాలయం లో వివిధ విభాగాలు అయిన వాదీ, ఐజక్మదీ రికార్డులను, ఏ. సెక్షన్, బీ. సెక్షన్ విభాగాల రికార్డులను, హెడ్ క్వార్టర్స్ కు సంబంధించిన ప్లాటూన్ రికార్డ్స్, అడ్మిన్ స్టోరీ రికార్డ్స్, బెల్ ఆఫ్ ఆర్మ్స్ (ఆయుధాల) రికార్డ్స్ లను, ఎం.టీ సెక్షన్ రికార్డ్స్, హెూం గార్డ్స్ రిజిష్టర్ లను డాగ్ స్క్వా డ్ రికార్డులను రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాల యంలో విభాగాల సిబ్బంది పని తీరును ఎస్పీ డీ. ఐ. జీ కి వివరి ంచారు. కార్యాలయ సిబ్బంది తో మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సర్వీస్‌కు సంబంధించి వచ్చే విన్నపాల ఉన్నతాధికారుల ఆదేశాల పై ఎప్పటికపుడు పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు ఎస్పీ తీసుకుంటున్న చర్యలపై డీ. ఐ.జీ సంతృపి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ కె.సత్యనారాయణ, జిల్లా పోలీస్ కార్యాలయ ఏ . ఓ సతీశ్ కుమార్, సాయుధ దళ డీఎస్పీ నరేందర్ రావు,ఆలంపూర్ , గద్వాల్ , శాంతి నగర్ సీఐ లు రవి బాబు, నాగేశ్వర రెడ్డీ, టాటా బాబు జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సైలు సిసి హరి ప్రసాద్,జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యాధికార దిశగా పయనించాలి

• బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

బహుజనులు రాజ్యాధికార దిశగా పయనించాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న అన్నారు. బుధవారం బీఎస్పీ వ్యవస్థా పకులు కాన్షీరామ్ 18వ వర్ధంతిని గద్వాల జిల్లా కేంద్రం హరిత టూరిజంలో పార్టీ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్ర ధాన కార్యదర్శి అంతటి నాగన్న, రాష్ట్ర ఈసీ మెంబర్ గణపురం కృష్ణ, నాగర్ కర్నూల్ జిల్లా ఇన్చార్జి బిస్మిల్లా యేసేపు ఉన్నారు పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో ఎవరి జనాభా ఎంతో.. వారి వాటా అంతా అంటూ దేశంలోని పలు రాజకీయ పార్టీల నాయ కుల్లో రాజకీయ ప్రకంపనాలను సృష్టించిన మహా మేధావి కాన్షీరామ్ అన్నారు. బీసీ సామాజిక వర్గా లకు రిజర్వేషన్ల కొరకు మండల్ సిఫారసులను అమలు చేయాలని.. మండల్ కమిషన్ అమలు కరో.. నైతో కుర్చీ ఖాళీ కరో అని అప్పటి ప్రధాన మంత్రి వీపీ సింగ్ కు అల్టిమేట్ జారీ చేసి తద్వారా బీసీలకు రిజర్వేషన్లను అమలు చేయించిన ఘనత కాన్షీ రామ్ కే దక్కుతుందన్నారు. బహుజన సమా జాన్ని చైతన్యవంతం చేసి కూటికి లేనోళ్లని కూడా పార్ల మెంటు, అసెంబ్లీలకు కాన్షీ రామ్ పంపడం జరిగిందన్నారు. నేటికీ కూడా బీసీ కులాలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించడానికి బహుజన్ సమాజ్ పార్టీ కృషి చేస్తుందన్నారు. దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సామాజిక వర్గాల ఐక్యతంగా ఉండి బహుజన రాజ్యాధికారం దిశగా పయా నించాలని పిలుపునిచ్చారు. బహుజన రాజ్యాధికారం కే వలం బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్షీ రామ్ పని విధానం ద్వారానే సాధ్య మవు తుందన్నారు. భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ కలలను కాన్షీ రామ్ పని విధానంతో సాధించాలన్నారు. కార్యక్ర మంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఆకే పోగు రాం బాబు, జిల్లా ఉపా ధ్యక్షులు మణికుమార్, గద్వాల అసెంబ్లీ ఇన్‌చార్జీ బండారి రాజు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు సవ రన్న, బీఎస్పీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - ఇటిక్యాల

మండల కేంద్రంలో కాన్షీరామ్ వర్ధంతిని నిర్వహించారు.బీఎస్పీ అధ్యక్షులు ఆకేపోగు రాం బాబ మాట్లాడుతూ దేశంలోనే బహుజనులకు రాజ్యాధికారాన్ని సాధించి పెట్టడమే కాన్షీరామ్ లక్ష్యమని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆకే పోగు రాంబాబు అన్నారు. దేశంలో ఎవరి జనాభా ఎంతో.. వారి వాటా అంతా అంటూ దేశంలోని పలు రాజకీయ పార్టీల నాయకుల్లో రాజ కీయ ప్రకంపనాలను సృష్టించిన మహా మేధావి కాన్షీ రామ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జేమ్స్, జాన్, కృష్ణయ్య, తిమోతి, కోళ్ల శంకర్, తిరుమల్, సూరి, శేఖర్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



గుంతల మయంగా.. గద్వాల - రాయచూర్ రోడ్డు

• చూసి చూడనట్లుగా ఆర్ అండ్‌బీ అధికారులు

నవతెలంగాణ - ధరూర్

గద్వాల జిల్లా కేంద్రం నుంచి రాయచూర్ వరకు 50 కిలో మీటర్లు ఉంటుంది. అలాగే ధరూరు పెద్ద కాలువ దగ్గర మరి కొంత దూరంలో రోడ్డు మొత్తంగుంతల మయంగా మారింది. దీంతో వాహనదారులు,పొలాల దగ్గర ఉండే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. దీంతో పాటు, మైలగడ్డ కాలువ, ఇతరత్రా స్టేజీల వరకు రోడ్డు గుంతల మయంగా మారడంతో రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా ఉందని బైకు, కార్లు, ఆటోలు, లారీలు తదితర వాహన దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులకు ఈ సమస్యలు పట్టవా అని వాహన దారులు ప్రశ్నిస్తున్నారు. వెంటనే గద్వాల్ టు నందిన్నే బార్డర్ వరకు మరమ్మతులు చేపట్టి వాహనదారుల ఇబ్బందులు తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

వివాహ వేడుకల్లో .. కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని ఎంబీ చర్చిలో బుధవారం జరిగిన కొండపాకు వారి వివాహ వేడుకల్లో మల్దకల్ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరితమ్మ ఆదేశాల మేరకు.. వేడుకల్లో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరావాయి కృష్ణారెడ్డి, అల్వాల రాజశేఖరరెడ్డి, గోవింద్, మల్లేందొడ్డి మద్దిలేటి, టీపీసీసీ గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి, తిమ్మప్ప లక్ష్మీనారాయణ, కొండపాకు ఏసేప్,కిష్టన్న,మాజీ సర్పంచ్ ముకేరన్న తదితరులు హాజరైన్నారు..

భౌతిక కాయానికి నివాళి

నవతెలంగాణ - గట్టు

మండలంలోని తారాపురం గ్రామానికి చెందిన బసవరాజ్ అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా నాయకులు వారి స్వగృహానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు హనుమంతు నాయుడు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా మూలా నక్షత్ర దీపోత్సవం



నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలో ఆదిశిలా క్షేత్రం స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మూలా నక్షత్ర దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డిని ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో దీపోత్సవ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు రమేష్ చారి, రవి, మధు సూదనాచారి, శ్రీని వాస శర్మ ఆధ్వర్యంలో సన్మా నించారు. మూలా నక్షత్ర విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో బీమాసేన చారి, రుక్మాంగద రావు, బిజెపి రాఘవేంద్రరావు, భీమ్సేన్ రావు, గట్టు గోవిందరావు, శ్రీధర్ రావు, బాబురావు నాగరాజు శర్మ వెంకోబా రావు, మాజీ మార్కెట్ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి, తాటికుంట మధుసూదన్ రెడ్డి, సీతా రామరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

గట్టు : నవరాత్రుల సందర్భంగా మండల కేంద్రంలోని అంబాభవానీ ఆలయంలో బుధవారం అంబాభ వానీ ఆలయం కమిటీ ఆధ్వర్యంలో అమ్మ వారికి పూ జలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

నేడు తెప్పోత్సవం

మక్తల్ : మక్తల్ పట్టణంలో వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో తొమ్మిది రోజుల పాటు అమ్మవారి పూజ కార్యక్రమాలు వైభవంగా జరుగుచున్నాయి. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం సాయంత్రం 7:30 గంటలకు ఆలయంలో తెప్పోత్సవం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యుడితో పాటు వివిధ పార్టీల రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కమిటీ సభ్యులు కోరారు.